

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## 80కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు





**వింజమూరు,నవంబర్7ప్రభాతవార్త:** జిల్లాలో 80కోట్ల రూపాయలతో జాతీయ గ్రామీణ ఉపాదిహామీ పథకం ద్వారా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. గురువారం వింజమూరు మండలం నందిగుంట గ్రామ పంచాయతీలో జరుగుతున్న సిసిరోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పలు రిజిస్టర్లను తనిఖీ చేశారు. చిన్నారుల ఎత్తు, బరువులను పరిశీలించారు. చిన్నారులతో మమేకమయ్యారు. అనంతరం ఎంపి పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులతో కలసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈసందర్భంగా విలేకర్లతో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉపాదిహామీ పథకం ద్వారా మంజూరైన పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. 80కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు. సిసిరోడ్లు, మినీ గోకులాలు నిర్మిస్తారన్నారు. జిల్లాకు 1300మినీ గోకులాలు మంజూరుచేశామని వాటిలో సుమారు 100కుపైగా రైతులు గోకులాలను ఏర్పాటు చేసుకున్నారన్నారు. మిగిలినవాటిని కూడా త్వరలోనే పూర్తిచేసి పశువుల సంరక్షణకు చర్యలు చేపట్టనున్నామన్నారు.జిల్లాలోని 500అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపట్టామన్నారు. మరుగుదొడ్ల మరమ్మత్తులు, నూతన మరుగుదొడ్లు మంజూరు చేశామన్నారు. ఇప్పటికే జిల్లాలో 2800ల పనులను 80కోట్ల రూపాయలతో పూర్తిచేస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ గ్రామీణ ఉపాదిహామీ పథకంలో అభివృద్ధి పనులు చేసేందుకు అధికశాతం నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. ఉపాదిహామీ పనులకు ఎక్కువమంది కూలీలు వచ్చేలా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. కూలీల సంఖ్యతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టవచ్చన్నారు. ఈకార్యక్రమంలో కావలి సబ్‌కలెక్టర్ వంశీకృష్ణ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాభవాని, పంచాయతీరాజ్ ఎస్ఇ అశోక్‌కుమార్, పంచాయతీరాజ్ ఇఇ వేణుగోపాల్, డిఇ మణికుమార్, పిఐయు డిఇ విశ్వేశ్వర రావ్, తహసిల్దార్ హమీద్, ఎంపిడిఒ శ్రీనివాసులురెడ్డి, సిడిపిఒ పద్మజాకుమారి, ఎపిడి గాయత్రీదేవి, పిఆర్ ఎఇ తిరుమలయ్య, ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ భావనారాయణ, ఎపిఒ సుభాన్, ఎంఇఒ మధుసూధన్‌రెడ్డి, సర్పంచ్ చిలకల ఖాజారెడ్డి, నాయకులు చల్లా వెంకటేశ్వర్లు, చిలకల వెంకటరెడ్డి, గంగపట్ల వెంగయ్య, హౌసింగ్ ఎఇ ఫిరాన్, ఇసి రామ్మోహన్, టిఎలు సునీల్, పెంచలయ్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్తీక లక్ష దీపోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన విపిఆర్ దంపతులు



**నెల్లూరు రూరల్, నవంబర్ 7, ప్రభాతవార్త** నెల్లూరులోని వి.ఆర్.సి మైదానంలో నిర్వహించనున్న కార్తీక మాస లక్ష దీపోత్సవ ఏర్పాట్లను నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆయన సతీమణి కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు పరిశీలించారు. గురువారం వి.ఆర్.సి మైదానానికి చేరుకున్న వేమిరెడ్డి దంపతులకు కమిటీ సభ్యులు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులు మైదానం లోని ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు కమిటీ సభ్యులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో కోవూరు ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ పార్లమెంటు సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తాము రాజకీయాల్లోకి రాకముందు నుంచి గత 8 సంవత్సరాలుగా కార్తీక మాస లక్ష దీపోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఏడాది మరింత వైభవంగా కార్తీక మాస లక్ష దీపోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నాసిక్‌లోని త్రయంబకేశ్వర్ ఆలయ నమూనా, అయోధ్య రామాలయం నమూనా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్నారు. భక్తులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భాస్కర్ శర్మ, ప్రభాకర్‌రావు, గంధం సునీల్, విజయసారధి, అర్చకులు పవన్ శర్మ, ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కాకానిని కలిసిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి



**కావలి, నవంబర్07 ప్రభాతవార్త** వైసిపి నెల్లూరు జిల్లా అద్యక్షులు మాజీ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డిని నెల్లూరులోని ఆయన నివాసంలో కావలి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి గురువారం వైసిపి నేతలతో మర్యాద పూర్వకంగా కలిసారు. ఆయనతో చాలాసేపు ముచ్చటించారు. మాజీ ఎమ్మెల్యేవెంట వైసిపి పట్టణ అద్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, గంధం ప్రసన్నాంజనేయులు, కుందుర్తి కామయ్య, వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనుల పర్యవేక్షణలో కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్,నవంబర్ 7,ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా గురువారం స్థానిక ఆత్మకూరు బస్టాండ్ అండర్ బ్రిడ్జి ప్రాంతాన్ని పరిశీలించారు.సమీపంలోని డ్రైను కాలువ లీకేజీ ద్వారా అండర్ బ్రిడ్జి ప్రాంతం మురుగునీటితో నిండి పోయి పాదచారులు వాహన చోదకులకు ఇబ్బందిగా మారిన పరిస్థితి ప్రత్యక్షంగా పరిశీలించారు.వెంటనే స్పందించిన కమిషనర్ భూగర్భ డ్రైనేజీ యంత్రాల సహాయంతో అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని మురుగునీటి మొత్తాన్ని తోడించి వేశారు.నగరవ్యాప్తంగా అవసరమైన అన్ని ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వహణ పనులను పటిష్టంగా నిర్వహిస్తున్నామని కమిషనర్ వెల్లడించారు.

## జొన్నవాడ కామాక్షితాయికి మినరల్ వాటర్ కూలర్ బహుకరణ



**బుచ్చి నవంబర్ 7 ప్రభాతవార్త** జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి అమ్మవారి సన్నిధికి 60 వేల రూపాయాలు విలువ చేసే మినరల్ వాటర్ కూలర్‌ను స్టేట్‌బ్యాంకు డిప్యూటి మేనేజర్ లేఖ మీనన్ బహుకరించారు.ఈ సందర్భంగా ఆమె గోత్రనామాలతో ప్రత్యేకపూ జలు నిర్వహించి వారికి ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో స్టేట్ బ్యాంకు రీజనల్ మేనేజర్ శ్రీనివాసరావు, చీఫ్ మేనేజర్ శేషగిరి,ఆలయ ఇఒ శ్రీనివాసులరెడ్డి, జనహిత వాత్సల్య ఆర్గనైజింగ్ సెక్రటరీ జీవి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## డి ఎం హెచ్ ఓ కార్యాలయంలో అగ్నిప్రమాదం



**నెల్లూరు క్రైమ్, నవంబర్ 7 ప్రభాతవార్త :** నెల్లూరు నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో గురువారం అగ్ని ప్రమాదం జరిగింది. కార్యాలయ ప్రాంగణంలోని ఒక భవనంలో గురువారం ఉదయం పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. దోమల మందు, దోమలకు కాలువల్లో వేసే మడ్డి ఆయిల్ నిలువ ఉంచిన ఈ భవనంలో అగ్ని ప్రమాదం సంభవించడంతో మంటలు పెద్ద ఎత్తున ఎగిసిపడ్డాయి. కార్యాలయ సిబ్బంది సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక అధికారులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను వివరంగా శ్రమించి ఆర్పి వేశారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగి ఉంటాయని భావిస్తున్నారు. భవనాన్ని పరిశీలించాక నష్టం ఏమేరా జరిగిందో తెలుస్తుందని కార్యాలయ అధికారులు తెలిపారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం,నవంబర్7ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి గురువారం 6వేల క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 69.25టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 400, ఎన్ఎఫ్‌సికి 700, పెన్నా డెల్టాకు 2150 కండలేరు వరద కాలువకు పదివేల క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.355 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## నేడే కార్తీక మాస లక్ష దీపోత్సవం ప్రారంభం

### విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏటా వైభవంగా జరుగుతున్న కార్తీక మాస లక్ష దీపోత్సవం



**నెల్లూరు రూరల్, నవంబర్ 7, ప్రభాతవార్త** ఆయోధ్య బాల రామాలయం, త్రయంబకేశ్వర్ జ్యోతిర్లింగ నమూనాతో కార్తీక మాస లక్ష దీపోత్సవం భారీ సెట్టింగులు మిరుమిట్లు గొలిపే విద్యుత్తు కాంతులు, ఆద్యంతం భక్తిపారవశ్యం నింపే శివ కేశవుల నామస్మరణతో నెల్లూరు నగరంలోని విఆర్‌సి మైదానం పులకించనుంది. ఏటా కార్తీక మాస విశిష్టత తెలియజేసేలా, దీపాల ప్రాధాన్యతను వివరించేలా వేలాది మంది భక్త జనుల మధ్య వైభవంగా విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరగనున్న కార్తీక మాస లక్ష దీపోత్సవం నేటి నుంచి ప్రారంభంకానుంది. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతుల సహకారంతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లాలో అత్యంత వైభవంగా నిర్వహించే ఈ కార్తిక మాస లక్ష దీపోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. నెల్లూరు నగరంలోని విఆర్‌సి మైదానంలో మూడు రోజులు 8,9,10వ తేదీల్లో కార్తీక మాస లక్ష దీపోత్సవాలు జరగనున్నాయి. 8వ ఉదయం గణపతి పూజతో ప్రారంభం అయ్యే దీపోత్సవాలు, 10వ తేదిన శివపార్వతుల శాంతి కల్యాణంతో ముగియనున్నాయి. కార్తీక మాస లక్ష దీపోత్సవానికి సంబంధించి ఇప్పటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి ఇప్పటికే భక్తులకు ఎక్కడా ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఈ సారి 8వ తేది సాయంత్రం బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనం, 9వ తేదీ సాయంత్రం రామానంద భారతి అనుగ్రహభాషణం అందించనున్నారు.

**తొలి రోజు 8వ తేదిన కార్యక్రమ వివరాలు..** ఉదయం 9 గంటలకు గణపతి పూజ, శ్రీ త్రయంబకేశ్వర్ జ్యోతిర్లింగం, అయోధ్య రామ మందిరం, కలశ స్థాపన 10 గంటలకు మహాన్యాసపూర్వక శత రుద్రాభిషేకం, సాయంత్రం 5 నుంచి 6.30 గంటల వరకు కేరళ బ్యాండ్ వారిచే చెలిన చెండామేళం, సాంస్కృతిక కార్యక్రమాలు 6.45 గంటలకు శ్రీ సౌభాగ్య భువనేశ్వరి పీఠం విశాఖపట్నం పీఠాధిపతులు పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ రామానంద భారతీ స్వామి, పూజ్య గురువులు చాగంటి కోటేశ్వర రావు, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చేతుల మీదుగా కార్తీక మాస లక్ష దీపోత్సవం ప్రారంభం. 7 గంటలకు శ్రీ స్వామి వారికి విశేష ద్రవ్యములతో అభిషేకం 7.30 గంటలకు పూజ్య గురువులు చాగంటి కోటేశ్వర రావు ప్రవచనము. 8.45 గంటలకు మహాశివునికి విశేష భస్మాభిషేకం, విశేష హారతులు

**రెండవ రోజు 9వ తేది కార్యక్రమం వివరాలు..** ఉదయం 9 గంటలకు విశేష రుద్రహోమం 10 గంటలకు 108 మంది దంపతులచే శ్రీ ఆంజనేయస్వామి వారికి విశేష ద్రవ్యములతో అభిషేకం, ఆకుపూజ, సాయంత్రం 5 - 6.30 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, 6.45 గంటలకు లక్ష దీపోత్సవం కార్యక్రమం, 7 - 8 గంటల వరకు లక్ష మల్లెలు, లక్ష తులసి దళములతో అయోధ్య బాలరామునికి విశేష సహస్రనామార్చన 8 గంటలకు శ్రీ సౌభాగ్య భువనేశ్వరి పీఠం



విశాఖపట్నం పీఠాధిపతులు పరమ హంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ రామానంద భారతీ స్వామి వారిచే అనుగ్రహభాషణం.

**3వ రోజు 10వ తేదిన కార్యక్రమం వివరాలు..** సాయంత్రం 5-6.30 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు 6.45 గంటలకు లక్షదీపోత్సవ కార్యక్రమం 7.30 - 8.30 గంటల వరకు మైసూరు అవధూత దత్తపీఠం ఉత్తరాధిపతి పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ దత్త విజయానంద తీర్థ స్వామి వారిచే విచ్చేసిన ఉత్సవ మూర్తులకు వేద పండితులచే శివపార్వతుల శాంతి కల్యాణ మహోత్సవం జరుగును.

## బెల్టు షాపులపై ఎక్సైజ్ శాఖ విస్తృత దాడులు



**కోవూరు, నవంబర్7 ప్రభాతవార్త :** కోవూరు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కోవూరు ఎక్సైజ్ సీఐ కిషోర్ , ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఈఎస్ స్వార్డ్‌లు బృందాలుగా ఏర్పడి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. కోవూరు ఎక్సైజ్ సరినకల్ పరిధిలోని పాటూరు పంచాయతీ పల్లిపాలెం గ్రామంలో ఎక్సైజ్ సీఐ కిషోర్ ఆధ్వర్యంలో దాడులు చేయగా.. జి. శ్రీహరిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 7 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా పాటూరు గ్రామంలో వి. శారదను అదుపులోకి తీసుకుని ఆమె వద్ద నుంచి 20 మద్యం బాటిళ్లను, విడవలూరు మండలం ముదివర్తి గాంధీ సంఘం ప్రాంతంలో గురువారం తెల్లవారుజామున దాడులు చేసి కరకంబాక భాస్కర్‌ను అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 12 బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా ఈఎస్ స్క్వార్డ్ గురువారం తనిఖీలు చేపట్టి పాటూరు ప్రాంతంలో ఐ. నాగార్జునను అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 12 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా ఏసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం సభ్యులు అల్లూరు మండలం నార్తు మోపూరు గ్రామంలో దాడులు చేసి అక్రమంగా మద్యం విక్రయం చేస్తున్న పి. కామేశ్వరరావును అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 20 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ కిషోర్ మాట్లాడుతూ కోవూరు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని 4 మండలాల్లో మద్యం షాపులు నిర్వహిస్తున్న యాజమానులు ప్రతి షాపు ఎదురుగా మద్యం సీసాల ఎంఆర్‌పీ ధరల పట్టికను తప్పక ఏర్పాటు చేయాలన్నారు. మద్యం సీసాలను ఎంఆర్‌పీ ధరల కంటే అధిక ధరలకు అమ్మినా.. గ్రామాల్లో మద్యం బెల్టు షాపులు నిర్వహిస్తున్నా.. ఆ వివరాలను కోవూరు ఎక్సైజ్ సీఐ ఫోన్ నెంబర్ 9440902524 కు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై, సిబ్బంది ఉన్నారు.

## తన్నుకున్న తెలుగు తమ్ముళ్లు పోలీస్ స్టేషన్లో ఇరు వర్గాల ఫిర్యాదు



**నెల్లూరు క్రైమ్, నవంబర్ 7, ప్రభాతవార్త :** ఒక స్థల వివాదంలో తెలుగుదేశం పార్టీకి చెందిన రెండు వర్గాల నాయకులు, కార్యకర్తలు ఒకరిపై ఒకరు ఘర్షణకు దిగిన సంఘటన గురువారం స్థానిక జనార్దన్ రెడ్డి కాలనీలో చోటుచేసుకుంది. ఈ సంఘటనపై ఇరువర్గాలు నవపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాయి. పోలీసుల కథనంతో పాటు సేకరించిన సమాచారం మేరకు... జనార్దన్ రెడ్డి కాలనీలో ప్రభుత్వ స్థలంలో గుంతలను మాజీ కార్పొరేటర్ భర్త జహీర్ వర్గీయులు చదును చేస్తుండగా ప్రస్తుత కార్పొరేటర్ భర్త ముజీర్ తోపాటు అతని వర్గీయులు అడ్డుకున్నారు. వెంటనే ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తున్నారంటూ నగర కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సిబ్బందిని తనిఖీ చేయాలని సూచించారు. ఈ క్రమంలో మాట మాట పెరిగి ఇరు వర్గాలు ఘర్షణకు దిగాయి. ఈ ఘర్షణలో జహీర్ తో పాటు ముజీర్ వర్గీయులకు గాయాలయ్యాయి. వెంటనే ఆసుపత్రులకు తరలించి వారి ఫిర్యాదుల మేరకు నవాబుపేట సీఐ అన్వార్ భాష కేసు దర్యాప్తు చేపట్టారు.

**టిడిపి నేతల పరామర్శ** ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జహీర్ ను జిల్లా టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డిలు పరామర్శించారు. మరోవైపు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముజీర్ వర్గీయులను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి పరామర్శించడం విశేషం.



## 128 ఎకరాల ప్రభుత్వభూమిని ఆక్రమించి లేఅవుట్లు వేసిన వారిపేర్లు బయటపెట్టాలి

### గుర్తించిన ప్రభుత్వభూమికి బోర్డులు, కంచెలు ఎందుకు వేయలేదు
### కావలి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించిన మాజీ ఎమ్మెల్యే, వైసిపి నేతలు





**కావలి, నవంబర్07 ప్రభాతవార్త** కావలి మున్సిపాలిటి పరిధిలో 128 ఎకరాల ప్రభుత్వభూమిని ఆక్రమించి లేఅవుట్లు వేసిన వారి పేర్లు, సర్వేనెంబర్లతో సహా ప్రజలకు తెలియచేయాలని వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి డిమాండ్‌చేశారు. గురువారం కావలి మున్సిపల్ కమీషనర్ చాంబర్‌ను ఆకస్మికంగా ఆయన వైసిపి నేతలతో తరలివచ్చి ముట్టడించారు. ఆక్రమించిన ప్రభుత్వ భూమిని గుర్తిస్తే ఆ స్థలాలలో ప్రభుత్వ బోర్డులు, కంచెలు ఎందుకు వేయలేదని కావలి మున్సిపల్ కమీషనర్ జి.శ్రావణ్‌కుమార్‌ను మాజీ ఎమ్మెల్యే ముట్టడించి ప్రశ్నలవర్షం కురిపించారు. నాకు తెలియదు రెవిన్యూవారు చెప్పారని, అందువల్ల మీడియా సమావేశం ఏర్పాటుచేసి వివరాలు చెప్పడం జరిగిందని కమీషనర్ సమాధానం చెప్పారు. కమీషనర్ ప్రెస్‌మీట్ ఏర్పాటు చేయడంతో తాను మున్సిపల్ కార్యాలయానికి రావడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి పాలనలో ప్రభుత్వభూమిని ఆక్రమించినట్లు తనపై పదేపదే బురదచల్లడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రభుత్వభూమిని గుర్తించిఉంటే ఆ భూమిని స్వాధీనం చేసుకుని పేదప్రజలకు పంచిపెట్టాలని మాజీ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. తనపై చేస్తున్న దుష్ప్రచారాలపై మున్సిపల్ కమీషనర్‌ను నిలదీసి వాస్తవాలను ప్రజలముందుంచేందుకే ఈ కార్యక్రమం చేపట్టారు. 2019 నుండి 2024 వరకు ఎమ్మెల్యేగా ఉన్నపుడు 128 ఎకరాలు ప్రభుత్వభూమిని కబ్జాచేసి కాలువలు, గుంటలు ఆక్రమించి లేఅవుట్లువేసి అమ్మినట్లుగా తనపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. తాను అధికారంలో ఉన్నపుడు ఎవరైనా సరే ప్రభుత్వభూమిని కబ్జాచేసినట్లుగా తన దృష్టికి తీసుకురావాలని ఆనాడు అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. గతంలో జగనన్న లేఅవుట్ కోసం అప్పటి ఆర్డీఓ శీనానాయక్‌ను ప్రభుత్వభూమిని చూపమని కోరగా కావలిలో ఎక్కడా ప్రభుత్వ భూమిలేదని ఆయన తెలియచేశారన్నారు. ఆనాడులేని ప్రభుత్వభూమి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ భూమి ఎలావచ్చిందో అర్థంకావడంలేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వభూమి కబ్జా అయిందని లేఅవుట్లలో ప్రవేశించి హడావిడిగా కాలువలు తీసి స్థలాలు కొనుక్కున్నవారిని భయభ్రాంతులు గురిచేశారన్నారు. ఎంతోకష్టపడి పేదప్రజలు, రిటైర్డ్ అయినవారు, ఉద్యోగస్తులు, బ్యాంక్‌లోన్ల ద్వారా ఇల్లు కట్టుకుందామని లేఅవుట్లలో స్థలాలు కొన్నారన్నారు. ఆధారాలు లేకుండా కాలువలుతీసి కొనుగోలుచేసినవారిని ఇబ్బందిపెట్టడం మంచిపద్దతి కాదని హెచ్చరించారు.

**చిత్తూరు ఎమ్మెల్యే, బిజెపి నేతలతో వ్యాపారలావాదేవీలు ఉన్నాయి...** చిత్తూరు ఎమ్మెల్యే జగన్, బెంగుళూరులోని బిజెపి నాయకులను, ప్రస్తుత జనసేనపార్టినేత, మాజీమంత్రి బాలినేని శ్రీనివాసులురెడ్డిని కలిసి వందకోట్లకు డీల్ కుదుర్చుకుని అవినీతినుంచి బయటపడేయండని తాను ప్రాధేయపడుతున్నట్లు విషపూరితమైన రాతలు పచ్చమీడియాలో లేనిపోని కథనాలు రాస్తూ రాక్షసానందం పొందుతున్నారని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి దుయ్యబట్టారు. ఈ వందకోట్లకు సంబంధించి ఎవరెవరికి ఎంత ముట్టచెప్పానో అన్న వివరాలను మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి తనదైన శైలిలో చెప్పారు. చిత్తూరు ఎమ్మెల్యే జగన్‌తో గత 20సంవత్సరాలుగా వ్యాపారం చేస్తున్నానన్నారు. అలాగే కర్ణాటకు చెందిన మాజీ మంత్రి ఎంటిబి నాగరాజుతో 38 సంవత్సరాలుగా వ్యాపారలావాదేవీలు కలిగి ఉన్నానన్నారు. వారిద్దరు పార్టీలతో సంబంధంలేకుండా తనకు మంచి మిత్రులన్నారు. తనకు టిడిపిలోకి వెళ్లే అవసరం లేదన్నారు. చివరివరకు తన ప్రయాణం జగనన్నతోనే అని తెలిపారు. వైసిపి ప్రభుత్వ పాలనలో రామాయపట్నం పోర్టును ఫైనల్‌స్టేజ్‌కు తీసుకురావడం జరిగిందన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను పూర్తిచేయడం జరిగిందన్నారు. ఫిషింగ్ హార్బర్‌ను వర్చువల్ విధానంలో కాకుండా జగనన్న స్వయంగా వచ్చి ప్రారంభించి మత్స్యకారులకు అంకితం చేస్తామని తెలిపినందున ప్రారంభోత్సవం ఆలస్యమైందన్నారు. ఇంతలో ప్రభుత్వం మారడంతో టిడిపి ప్రభుత్వం ప్రారంభించడం జరిగిందన్నారు.

**విష ప్రచారాలకు భయపడేదిలేదు..** వైసిపి పార్టీపై, తనపై చేసే విషప్రచారాలకు భయపడేదిలేదని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మంత్రి నారా లోకేష్ రెడ్‌బుక్ తెచ్చినట్లు తాము కూడా నల్లబుక్‌లు తెరుస్తామని కొంతమందిని ఉద్దేశించి ఆయన హెచ్చరికలు చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ కమీషనర్, రెవిన్యూ సంబంధిత అధికారులు ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఆయన కోరారు. ఆక్రమణలను తాను ఏనాడు పోషించలేదన్నారు. కావలి నియోజకవర్గ ప్రజలకు తెలియచేసేందుకే మున్సిపల్ కార్యాలయానికి వచ్చానన్నారు. రాష్ట్రంలో లాఅండ్‌ఆర్డర్ లేదన్నారు. అందుకే పవన్‌కళ్యాణ్ హోమ్‌శాఖ నాకు ఇవ్వాలని చెప్పడంతో అద్దం పట్టినట్లయిందన్నారు. రాష్ట్రంలో సూపర్‌సిక్స్ పథకాలు అమలుచేయలేకనే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి దుయ్యబట్టారు. ఈ సమావేశంలో వైసిపి పట్టణ అద్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, వైసిపినేతలు కనమర్లపూడి వెంకటనారాయణ, పండిటి కామరాజు, కుందుర్తి కామయ్య, మండలి కృష్ణారావు, గుర్రం వెంకటేశ్వర్లు (జివి), ద్రోణాదుల వెంకట్రావు, అమరా శ్రీనివాసులు, ఏగూరు చినపుల్లయ్య, గుడ్లూరు మాల్యాద్రి, చెన్ను ప్రసాద్‌రెడ్డి, అన్నపూర్ణశ్రీను, వైసిపి నేతలు పాల్గొన్నారు.

## పౌష్టికాహారాన్ని తప్పక తీసుకోవాలి



**ఇనమడుగు(కోవూరు,) నవంబర్7 ప్రభాతవార్త:** గర్భవతులు , బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోకపోతే కాన్పు కూడా కష్టమయ్యే పరిస్థితి వస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు సెక్టార్ పరిధిలోని గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలోగురువారం ఆమె కేంద్రంలో ఉన్న గుడ్లు, బాల సంజీవని కిట్ల యొక్క నాణ్యతను నిశిత పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రానికి వచ్చిన ఈ కిట్లను సకాలంలో గర్భవతులకు, బాలింతలకు అందజేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. గృహ సందర్శనాలకు వెళ్లినప్పుడు వారికి పోషకాహారం యొక్క విలువలపై అవగాహన కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయాలు ఉన్నారు.

## వైభవంగా అభిషేక పూజలు



**కోవూరు, నవంబర్7 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయి మందిరంలో గురువారం ప్రాతఃకాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలు సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పూలంగి సేవ పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని వైభవంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా అన్నదానం



**కోవూరు, నవంబర్7 ప్రభాతవార్త :** కోవూరు మండలం చిన్నపడుగుపాడు ప్రాంతంలోని నాగుల పుట్ట వద్ద నాగులచవితి వారోత్సవాల సందర్భంగా షష్టి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆ ప్రాంతంలో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ బిల్డర్ గుండుబోయిన ప్రసాద్ యాదవ్, గిలకా నరేంద్ర యాదవ్, బత్తర వినోద్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున పూజలు నిర్వహించి భారీస్థాయిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వచ్చిన ప్రతి ఒక్కరికీ అన్నప్రసాదాలను సక్రమంగా అందేలా నిర్వాహకులు గుండుబోయిన మస్తానయ్య దంతపలు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

## ఇనమడుగు నుంచి ముదివర్తి వరకు ఆక్రమణ తొలగింపుకు రంగం సిద్ధం



**కోవూరు, నవంబర్7 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు సెంటర్ ప్రాంతం నుంచి ముదివర్తి వరకు లోకాయుక్త ఆదేశాల మేరకు రోడ్డుకిరువైపులా ఆక్రమణ తొలగింపుకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు గురువారం ఆర్అండ్‌బీ, రెవెన్యూ , సర్వేయర్ బృందం ఈ ప్రాంతంలో ఎంతవరకు ప్రభుత్వ స్థలం ఉందో గుర్తించి అక్కడి వరకు మార్కింగ్ వేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. గత రెండు దశాబ్దాలకు పైగా రోడ్డుకిరువైపులా ప్రభుత్వం స్థలంలో ఆక్రమణలు ఉన్నా వాటిని తొలగించే ప్రక్రయను సంబంధిత శాఖ అధికారులు ఏనాడు కూడా చేపట్టిన దాఖలాలు లేవు. ఈ నేపథ్యంలో లోకాయుక్త ఆదేశాల మేరకు ఎట్టకేలకు ఆక్రమణలు తొలగించేందుకు ఆర్అండ్‌బీ అధికారులు సిద్ధమయ్యారు. గురువారం ఆర్అండ్‌బీ ఏఈ చంద్ర , సర్వేయర్ రమేష్ గౌడ్, గ్రామ రెవెన్యూ అధికారి శ్రీరాములు, గ్రామ సర్వేయర్లు ఉన్నారు.

## విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయాలి



**కోవూరు, నవంబర్7 ప్రభాతవార్త :** పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రాథమిక దశ నుంచి చిన్నారుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఇన్‌చార్జి సీడీపీవో ప్రసన్నలక్ష్మి తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ చంద్రమౌళినగర్‌లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కేంద్రాల్లోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా గర్భవతులకు, బాలింతలకు అందించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. రికార్డు రిజిస్టర్ నిర్వహణ పారదర్శకంగా ఉండాలని ఈ సందర్భంగా ఆమె అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు.

## విద్యాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న శివుని



**కోవూరు, నవంబర్7 ప్రభాతవార్త :** కోవూరు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డి విద్యార్థులకు అండగా నిలుస్తూ వారి చదువుకు ప్రోత్సాహం ఇస్తూ క్రీడల్లో ప్రావీణ్యం కలిగిన విద్యార్థులకు తమవంతుగా ప్రోత్సాహక బహుమతులు ఇస్తూ అండగా నిలవడం ఇతరులకు స్ఫూర్తిదాయకమని పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు షరీఫ్ అన్నారు. కోవూరులోని జేబీఆర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 68వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్‌లో పార్వతిపురం మన్యం జిల్లాలో జరిగిన విలువిద్య పోటీల్లో ఈ పాఠశాల విద్యార్థి సాత్విక్, వశిష్ట ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థిని ప్రీతిలు అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ మేరకు వారిరువురికి పాఠశాలలో అభినందన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన ఫిజికల్ డైరెక్టర్ డెలీలా , పీఈటీ సాయితేజలు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేలా దృష్టి పెట్టారన్నారు. మండల పార్టీ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి మాట్లాడుతూ మన్యం జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన ఏ. సాత్విక్, ఏ. ప్రీతిలు ఈ నెలలో జరగనున్న జాతీయ స్థాయి ఆర్చరీ విభాగంలో కూడా అత్యంత ప్రతిభ కనబరిచి కోవూరుకు జాతీయ స్థాయిలో గుర్తింపు తేవాలని ఆకాంక్షించారు. ఇదే స్ఫూర్తిని నిరంతరం కొనసాగిస్తూ ప్రభుత్వ ఉద్యోగాలు కూడా పొందాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇరువురు విద్యార్థులకు 10 వేల రూపాయలను ప్రోత్సాహక బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డెలీలా, పీఈటీ సాయితేజ, విజయ భరద్వాజ రెడ్డి, రామకృష్ణ ఆర్చరీ అకాడమీ ఆధ్వర్యంలో వీరిరువురికి శిక్షణ ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా పీఈటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## పశుగణనను పక్కాగా చేయండి- ఏడీ బ్రహ్మయ్య

**వలేటివారిపాలెం నవంబరు 7, ప్రభాతవార్త :** ఐదేళ్లకొకసారి నిర్వహించే పశుగణనను పక్కాగా నిర్వహించాలని వలేటివారిపాలెం,లింగసముద్రం మండలాల పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె.వి బ్రహ్మయ్య ఎన్యూమరేటర్ సిబ్బందికి సూచిస్తున్నారు.కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ పశుగణన కార్యక్రమం జరుగుతుందన్నారు.తమ శాఖ సిబ్బంది తగు సమాచారం నిమిత్తం రైతుల వద్దకు వచ్చినపుడు పూర్తి సమాచారం అందించాలన్నారు.గేదెలు,ఆవులు,కోళ్లు,పందులు,గొర్రెలు, మేకలుతోపాటు ఇతరత్రా ఎటువంటి జంతువులున్నా లెక్క చెప్పాలని ఆయన సూచించారు.2020 సంవత్సరంలో ఈ గణన జరిగిందని మరలా ఈ ఏడాది పశుగణన జరుగుతుందన్నారు.ఈ గణన ఆధారంగానే కేంద్రరాష్ట్రబడ్జెట్‌లతోపాటు పశుపోషకులకు పలు రాయితీలు,రుణాలు మంజూరవుతాయని ఆయన పేర్కొన్నారు.

## మన్నేటికోటలో భూమి సమస్యలపై గ్రామసభ



**ఉలవపాడు, నవంబర్ 7, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మన్నేటికోట గ్రామంలో గ్రామ సర్పంచ్ పులివర్తి బసవయ్య నాయుడు ఆధ్వర్యంలో రెవెన్యూ గ్రామ సభను గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సభలో తహశీల్దార్ లావణ్య మాట్లాడుతూ సర్వేలో ఆన్‌లైన్ భూమి విస్తీర్ణంలో తప్పులు ఉన్న, సర్వే నెంబర్లు ఆన్‌లైన్‌లో నమోదు కాపోయినా పాస్ బుక్‌లో పాత లబ్దిదారులు పేర్లు ఉండి కొత్త వాళ్ల పేర్లు నమోదు కాకపోయినా భూమికి సంబంధించిన సమస్యలు ఏవైనా ఉంటే ఈ సభలో అర్జీలు పెట్టుకోవచ్చని ఆమె తెలియజేశారు. తద్వారా సభలో 62 అర్జీలు స్వీకరించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్, వీఆర్వో బ్రహ్మయ్య, సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్లు పంపిణీ చేసిన ఎస్‌బిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్



**నెల్లూరు అర్బన్, నవంబర్ 7, ప్రభాతవార్త:** కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు భక్తవత్సల నగర్‌లోని జనహిత వాత్సల్య అనాథ శరణాలయానికి రూ. 2 లక్షల విలువైన ఎనిమిది ఎలక్ట్రికల్ కుట్టు మిషన్లను స్టేట్ బ్యాంక్ డిప్యూటీ మేనేజర్ లేఖ మీనన్ గురువారం పంపిణీ చేశారు. అలాగే జొన్నవాడలోని శ్రీ మల్లికార్జున స్వా మికామాక్షితాయి అమ్మ వారి ఆలయానికి రూ. 60 వేలు విలువైన మినరల్ వాటర్ కూలర్ ను ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ శ్రీనివాసరావు, చీఫ్ మేనేజర్ శేషగిరి, ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, జనహిత వాత్సల్య ఆర్గనైజింగ్ సెక్రటరీ జీవి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఛార్జీ పై కాంగ్రెస్ పార్టీ నిరసన

**నెల్లూరు రూరల్ నవంబర్ 7, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను తక్షణం తగ్గించకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని కాంగ్రెస్ పార్టీ సిటీ నియోజకవర్గ ఇన్చార్జి నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు నెల్లూరు నగరంలోని మినీ బైపాస్ మిలీనియం సబ్‌స్టేషన్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెరిగిన విద్యుత్ చార్జీలకు నిరసనగా గురువారం ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు విద్యుత్ ఛార్జీలను పెంచబోమని చెప్పిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పారని విమర్శించారు. అధికారంలోనికి వచ్చిన మూడు నెలల్లోనే తెలుగుదేశం పార్టీపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. టిడిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తే పెద్ద ఎత్తున ప్రతిఘటన తప్పదన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువులు పెరుగుదలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పెరిగిన విద్యుత్ చార్జీలతో వారి పరిస్థితి అగమ్య గోచరంగా ఉందన్నారు. ప్రజా సమస్యలపై రాజీ లేకుండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా స్పందించి పెంచిన విద్యుత్ చార్జీలను సవరించి ప్రజలపై భారాలను తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి నరేష్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు జీ. శ్రీరాములు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మోహన్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రబి శనగ పంటలో ఎన్‌బీఈజీ-776, ఎన్‌బీఈజీ-119 నూతన రకాలపై క్షేత్రప్రదర్శన



**కందుకూరు, నవంబర్ 7, ప్రభాతవార్త :** కృషి విజ్ఞాన కేంద్రం కందుకూరు సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ జి.ప్రసాద్‌బాబు, సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ జ్యోతి ఆధ్వర్యంలో గురువారం కందుకూరులోని కృషి విజ్ఞాన కేంద్రంలో శనగ రైతులకు ఉత్తమ యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక దిగుబడులు సాధించడానికి రైతులు నూతన వంగడాలను విత్తుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా నూతన దేశ వాళీ రకమైన నంద్యాల గ్రామ్ 776 రకాన్ని, కాబూలీ రకమైన నంద్యాల గ్రామ్ 119 రకాలను రైతులకు పరిచయం చేయడానికి ప్రదర్శనా క్షేత్రాల కింద రైతులకు అందివ్వడం జరిగిందన్నారు. ఆయా రకాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకటేష్, డాక్టర్ జ్యోతి, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సహకారంతో సీఎం సహాయనిధి



**కందుకూరు, నవంబర్ 7, ప్రభాతవార్త :** కందుకూరు మండలం బలిజిపాలెం గ్రామానికి చెందిన దారా కళ్యాణి అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైద్యం నిమిత్తం నిమ్స్ హాస్పిటల్‌కి వెళ్లగా వారు ఆపరేషన్ చేయాలని సూచించారు. గ్రామస్తులు, స్థానిక నాయకులు ద్వారా కళ్యాణి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును కలిసి సమస్యను విన్నవించారు. తక్షణం ఎమ్మెల్యే సీఎం సహాయనిధి ద్వారా ముందుగా ఆపరేషన్ చేయించుకుకొనుటకు రూ.2లక్షలు అనుమతికి మంజూరు పంపించారు. గురువారం నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో దారా కళ్యాణికి కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామామల్లేశ్వరరావు చేతుల మీదుగా సీఎం సహాయనిధి ద్వారా మంజూరు కాబడిన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా దారా కళ్యాణి ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బలిజపాలెం పార్టీ నాయకులు ఏకాంబరం వెంకటరావు, సాధు వేణు పాల్గొన్నారు.

## బౌద్ధ దీక్ష సభ కరపత్రం ఆవిష్కరణ

**కందుకూరు, నవంబర్ 7, ప్రభాతవార్త :** ఒంగోలు అంబేద్కర్ భవన్ లో బౌద్ధ దీక్షా ఉత్సవం జరుగుతుంది. ఈ సభ కరపత్రంను నెల్లూరు జిల్లా కందుకూరు పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ కూడలి వద్ద ఆవిష్కరణ పలు బౌద్ధ, అంబేద్కర్ సంఘాల నాయకులు ఆవిష్కరించారు. సభకు పలు బౌద్ధ, అంబేద్కర్, బహుజన నాయకులను ఆహ్వానించుటకు విచ్చేసిన బీఎస్ఐ రాష్ట్ర అధ్యక్షులు వెలిచర్ల హరిబాబు మాట్లాడుతూ భారతావని బౌద్ధం ప్రబోధించిన త్రిసరణాలు, అష్టాంగ మార్గాలు, పంచశీల నియమాల ప్రకారం ఆధ్యాత్మిక తాత్విక చింతనలతో అభివృద్ధి చెందాలని అందులకు అంబేద్కరిస్టులు, బుద్దిస్టులు అందరూ ఏకం కావాలని తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించి దమ్మచక్ర ఫౌండేషన్ అధ్యక్షులు ఉపాసకులు గాండ్ల హరిప్రసాద్ మాట్లాడుతూ బుద్ధిష్టు కాని వాళ్ళు ఎవరు అంబేద్కర్ లిస్టులు కాలేరని బౌద్ధం సమ సమాజ నిర్మాణానికి తోడ్పడుతుందని అందరొ బౌద్ధాన్ని ఆశ్రయించిన రోజున భారతదేశం సుఖసంతోషాలతో వర్ధిల్లుతుందని తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి బాల్ బ్యాట్మింటన్ పోటీలకు కరేడు విద్యార్థులు ఎంపిక



**ఉలవపాడు, నవంబర్ 7, ప్రభాతవార్త ;** మండలంలోని కరేడు పాతాళం వెంకట సుబ్బయ్య శ్రేష్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఇన్‌ఛార్జీ ప్రధానోపాధ్యాయులు దొంతు నరసింహారావు తెలియజేశారు. గత నెలలో సింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన అండర్-19 స్కూల్ గేమ్స్ బాల్ బాట్మింటన్ ఉమ్మడి ప్రకాశం జిల్లా బాల బాలికల జిల్లా జట్ల ఎంపిక పోటీల్లో పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న దొడ్ల యోషితారెడ్డి, కసుకుర్తి నిహాల్, గద్దె హృదయ సందేష్ ప్రతిబ చూపి జిల్లా జట్లకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీఒగుబోయిన శ్రీనివాసులు తెలియజేశారు. వీరు ఈనెల 9వ తేదీ నుండి ఏలూరులో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారు. ఎంపికైన విద్యార్థులను గురువారం పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ కోటంగారి బాలేశ్వరరావు, స్టాఫ్ సెక్రటరీ కాటబత్తిన కృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

## కూనం అనిల్‌రెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న బుర్రా



**ఉలవపాడు, నవంబర్ 7, ప్రభాతవార్త :** మండలంలోని బద్దిపూడి గ్రామానికి చెందిన సర్పంచ్ కూనం అనిల్‌రెడ్డి ఇటీవల పరమపదించారు. మాజీ ఎమ్మెల్యే కందుకూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జీ బుర్రా మధుసూదన్‌యాదవ్ గురువారం దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## వలేటివారిపాలెంలో ఆరోగ్యసిబ్బంది ర్యాలీ



**వలేటివారిపాలెం నవంబరు 7, ప్రభాతవార్త :** క్యాన్సర్ వ్యాధి నివారణకు ముందుస్తుచర్యల్లో బాగంగా గురువారం వలేటివా రిపాలెంలో ర్యాలీ నిర్వహించారు. స్దానిక వైద్యాధికారిణి డా॥ మణిదీపిక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ శివ,కమ్యూనిటీ హెల్త్ అధికారి పి.శివరామయ్యతోపాటు పలువురు వివిద కేడర్లలోని వైద్య సిబ్బంది పాల్గొని క్యాన్సర్ వ్యాధినివారణకు తీసుకోవాల్సిన ముందుస్తు జాగ్రత్తలను నినదిస్తూ ప్రదర్శన నిర్వహించారు.మద్యం,పొగసేవించడం వలన ఆరోగ్యానికి ప్రమాదమన్నారు.పొగాకు నెమ్మదిగా పనిచేసే విషపదార్దమని వివరించారు.ఊపిరితిత్తులు,గుండె,కాలేయంతోపాటు పలు అవయవాలు పాడైపోయి మనిషి ప్రాణానికి ముప్పువాటిల్లుతుందన్నారు. ప్రతి సిగిరెట్ పొగతాగడం వలన 10నిమిషాల జీవితకాలాన్ని కోల్పోతారని వైద్యనిపుణలు చెప్తున్న విషయాన్ని వైద్యాదికారులు గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ ఎమ్‌లు, ఆషావర్కర్లుతోపాటు పలువురు పాల్గొన్నారు.

## రెగ్యులర్ ఏపీఎంను నియమించండి



**వలేటివారిపాలెం నవంబరు 7, ప్రభాతవార్త :** వలేటివారిపాలెం మండలం వెలుగు కార్యాలయానికి గత కొంతకాలంగా రెగ్యులర్ ఏపీఎంతోపాటు పోకూరుక్లస్టర్‌కి సీసీ లేరు.ఈ మేరకు పలువురు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి విజ్ఞప్తిచేస్తున్నారు.ఏపీఎం లేకపోవడంతో ఈ కార్యాలయ పనితీరు అధ్వానంగా ఉంది.వివిధ పనులు దృష్ట్యా స్వయం సంఘాలు ఇబ్బంది పడుతున్నాయి. స్త్రీనిధి లోను రికవరీ శాతం బాగా పడిపోయింది.దీంతో కొత్త రుణాల మంజూరును నిలిపేశారు.ఎస్‌హెచ్‌లతోపాటు గ్రామసంఘాల సభలు సమావేశాలు లేవు.మొబైల్ బుక్ కీపింగ్ అడ్రస్‌లేదు. మహిళాసాధికారిత పదానికి అర్ధం చెప్పే నాధుడే కరవయ్యారు.2024-25బ్యాంక్ లింకేజి టార్గెట్ కనీసం 20శాతం కూడా కాలేదు.పొదుపు మహిళలు రోజూ బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు.దీంతో మహిళల సంక్షేమం కుంటుపడుతుంది.వెంటనే రెగ్యులర్ ఏపీఎంను నియమించాలని పలువురు మహిళలు కోరుతున్నారు.

## కందుకూరు డీఎస్పీని కలిసిన మాజీ ఎమ్మెల్యే బుర్రా



**కందుకూరు, నవంబర్ 7, ప్రభాతవార్త :** నూతనంగా కందుకూరు డివిజన్‌కు డీవైఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సుబ్రహ్మణ్యంని గురువారం ఆయన కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బుర్రా మధుసూదన్‌యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కందుకూరు నియోజకవర్గంలోని పలు సమస్యలపై విన్నవించి పరిశీలించి తగు న్యాయం చేయాలని కోరారు. ముఖ్యంగా కందుకూరు నియోజకవర్గంలోని సోషల్ మీడియా కార్యకర్తలపై నమోదు చేస్తున్న కేసులను పరిశీలించి వారిపై అక్రమ కేసులు నమోదు చేయకుండా తగిన చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తరలించేటప్పుడు అతివేగం తోటి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని ఈ మధ్యకాలంలో గుండ్లపాలెం ఎస్సీ కాలనీలో అతి వేగంగా వెళ్తున్న ఇసుక ట్రాక్టర్ ఒకతని తొక్కించడం ద్వారా కాలు విరిగిన సంఘటన కూడా జరిగింది. ఇసుక తరలించేటప్పుడు వాహనదారుల తగిన జాగ్రత్తలు తీసుకుని రవాణా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డీఎస్పీని కోరారు. అదే విధంగా నియోజకవర్గంలో పర్మినెంట్ రేషన్ షాపు డీలర్లను పోలీసుల ద్వారా ఒత్తిడి చేసి స్వాధీనం చేసుకోవాలని చేస్తున్న ప్రయత్నాలను కూడా సరైన విధానంలో లేవని వాటిని కూడా రేషన్ షాపు పర్మినెంటు డీలర్ల మీద ఒత్తిడి లేకుండా చూడాలని డీఎస్పీకి విజ్ఞప్తి చేశారు. డీవైఎస్పీ సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ వారిలో మాజీ ఏఎంసీ చైర్మన్ తోకల కొండయ్య, రాష్ట్ర నాయకులు గణేష్, గంగిరెడ్డి, న్యాయవాది ముప్పవరపు కిషోర్, వైఎస్సార్‌సీపీ నాయకులు చీమల వెంకటరాజా, రేణమాల అయ్యన్న, దగ్గుమాటి కోటయ్య, షేక్ రహీం, షేక్ బికారి, గోగినేని రామాంజనేయులు, షేక్ అబ్దుల్ కలాం తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి



**చేజర్ల నవంబర్ 7 ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనంలో ప్రయాణించే వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా ఉండాలంటే తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆత్మకూరు మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాములు తెలిపారు. గురువారం జాతీయ రహదారి భద్రత వారోత్సవాలలో భాగంగా మండలంలోని బోడిపాడు గ్రామ సమీపంలో ఉన్న లుంబిని ప్రవేటు పాఠశాలలో విద్యార్దులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతు ద్విచక్రవాహన ప్రమాదాలు అరికట్టాలంటే హెల్మెట్ తప్పనిసరి అని అన్నారు. ద్విచక్ర వాహనంలో ప్రయాణించేటప్పుడు సెల్‌ఫోన్‌లో మాట్లాడకూడదని అన్నారు. ఫోర్ విలర్ డ్రైవ్ చేసే వారు తప్పకుండా సీటు బెల్ట్ ధరించాలని సూచించారు. రహదారులలో ప్రయాణించే సమయంలో వేగాన్ని అదుపు చేసుకోవాలని అన్నారు. విద్యార్దులకు ఈ సందర్బంగా పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బి.రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గోన్నారు.

## ప్రమాదానికి గురైన కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బుర్రా



**గుడ్లూరు, నవంబర్ 7, ప్రభాతవార్త :** గుడ్లూరు మండలం పొజర్ల గ్రామం సర్పంచ్ పాటి వెంకటేశ్వర్లు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. మాజీ ఎమ్మెల్యే కందుకూరు నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జీ బుర్రా మధుసూదన్‌యాదవ్ వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా బుర్రా మాట్లాడుతూ కొంత కాలం జాగ్రత్త తీసుకోవాలని అన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తమకు చెప్తే తక్షణమే పై స్థాయికి తీసుకెళ్లి అయ్యే విధంగా చూస్తామని అన్నారు. పార్టీ అధికారంలో లేనంత మాత్రాన ఎవరు అధైర్యపడవద్దని ఆయన కార్యకర్తకు భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో గుడ్లూరు మండల వైసీపీ కన్వీనర్ కాపులూరు కృష్ణ, తోకల కొండయ్య, గాజు కిషోర్, మల్లిఖార్జున, బర్ల రమేష్, కేరళ వెంకటేశ్వర్లు, సాంబశివరావు, చల్ల విగ్నేష్, బిల్లా రమణయ్య, ఎర్రగార్ల నరసింహారావుతో పాటు పలువురు వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాలకొండ దేవస్థాన చైర్మన్ పదవిని బీసీలకు,

### మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని ఎస్సీలకే కేటాయించాలి



**ఉలవపాడు, నవంబర్ 7, ప్రభాతవార్త :** మాలకొండ దేవస్థాన చైర్మన్ పదవిని బీసీలకు కేటాయించాలని, అలాగే మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని ఎస్సీలకు కేటాయించాలని కరేడు మాజీ ఎంపీటీసీ సభ్యులు మిరియం శ్రీనివాసులు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. నూటికి 50శాతం పైగా ఉన్నటువంటి బీసీలకు కందుకూరు నియోజకవర్గ స్థాయిలో ప్రముఖ పుణ్యక్షేత్రమైనటువంటి మాలకొండ దేవస్థాన చైర్మన్ పదవిని ఇవ్వడం న్యాయబద్ధంగా ఉంటుందని, అలాగే ఇంత వరకు మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని ఎస్సీలకు కేటాయించకుండా ఉన్నందుకు నేడు ఎమ్మెల్యే సామాజిక న్యాయం ప్రకారం మాలకొండ దేవస్థాన చైర్మన్‌గా బీసీలకు మార్కెట్ యార్డు చైర్మన్‌గా ఎస్సీలకే కేటాయిస్తే నియోజకవర్గ ప్రజలందరూ హర్షిస్తారని శ్రీనివాసులు ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశారు. ప్రత్యేకంగా ముఖ్యమంత్రికి దృష్టికి పై సామాజిక వర్గాల వారికి న్యాయం జరుగుతుందని, సంపూర్ణమైనటువంటి నియోజకవర్గ స్థాయిలో బీసీ జనాభా, ఎస్సీ జనాభాల గురించి ముఖ్యమంత్రికి వివరించి బీసీలకు, ఎస్సీలకు న్యాయం చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలని శ్రీనివాసులు కోరారు. నియోజకవర్గ స్థాయిలో ఓసీ ఎమ్మెల్యే స్థానంలో ఉండగా 50 శాతంగా ఉన్నటువంటి బీసీలకు మాలకొండ దేవస్థాన చైర్మన్‌గా కేటాయించడం అలాగే ఎస్సీలకు మార్కెట్ యార్డు కేటాయించడం న్యాయమని శ్రీనివాసులు తెలిపారు.

## నలదలపూరు రోడ్డులో చిల్లచెట్ల తొలగింపు



**వలేటివారిపాలెం నవంబరు 7, ప్రభాతవార్త :** నలదలపూరు-కేపీఎన్ రోడ్డులోకి చొచ్చుకొచ్చిన చిల్లచెట్లను గురువారం ఓ ఎన్నారై సహకారంతో తొలగించారు. గత కొంతకాలం నుంచి సుమారు 3కి.మీ దూరం గల ఈ రహదారి చిల్లచెట్లతో మూసుకుపోతుంది.వాహనాలతోపాటు పాదచారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కల్గిస్తుంది.అయినా ఇటు పంచాయతీ సిబ్బందిగానీ, పంచాయతీరాజ్‌శాఖ గానీ పట్టించుకున్న దాఖలాలు లేవు.ఈ విషయాన్ని గమనించిన నలదలపూరు నివాసి స్వర్గీయ అత్తోటి మాలకొండయ్య కుమారుడు ఎన్నారై అయిన అత్తోటి శ్రీనివాసరావు తన సొంత నిధులు సమకూర్చారు.దీనితో పొక్లెయినర్‌తో తారురోడ్డుకి ఇరువైపుల గల చిల్లచెట్లను తొలగించారు.ఈయన దాతృత్వం స్ఫూర్తిదాయకమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బుర్రా



**గుడ్లూరు, నవంబర్ 7, ప్రభాతవార్త :** గుడ్లూరు మండలం పొజర్ల గ్రామంలో పాటివారి వివాహ వేడుకలో మాజీ ఎమ్మెల్యే, కందుకూరు వైసీపీ ఇన్‌చార్జీ బుర్రా మధుసూదన్‌యాదవ్ గురువారం పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## మండల సర్వసభ్య సమావేశం



**గుడ్లూరు, నవంబర్ 7, ప్రభాతవార్త** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా సరఫరాలో తరచూ అంతరాయం కలుగుతూ మోటారు పంపు సెట్లు కాలిపోవడమే కాక రక్షిత నీటి పథకాలు పనిచేయకుండా ఆగిపోతూ ఉండటం వలన గ్రామాల ప్రజలకి తీవ్ర నష్టాలు జరుగుతున్నాయని మండలంలోని చేవూరు, సాలిపేట, పరగంటపాడు గ్రామాల సర్పంచ్‌లు విద్యుత్ అధికారుల పనితీరుపై ధ్వజమెత్తారు. ఎంపీపీ అధ్యక్షతన గుడ్లూరు మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం గురువారం జరిగింది. విద్యుత్ లైన్లు సక్రమంగా లేకపోవడం సరఫరాలో హెచ్చు తగ్గులు కారణంగా అనేక మోటారు పంపెసెట్లు కాలిపోయాయని రక్షిత నీటి పథకాలు పనిచేయక తాగునీరు సరఫరాలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని చేవూరు సర్పంచ్ వెంకటేశ్వర్లు విద్యుత్ అధికారులను నిలదీశారు. విద్యుత్ అధికారులకు ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకోవడం లేదని వాపోయారు. కర్లపాలెంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయానికి విద్యుత్ సరఫరా చేసేందుకు రెండు విద్యుత్ స్తంభాలు మంజూరు చేయాలని, ఎన్ని సార్లు వినతి పత్రం సమర్పించిన అధికారులు పట్టించుకోలేదని సర్పంచ్ చాపలు రమణయ్య విద్యుత్ అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్కంటిపాడు గ్రామంలో విద్యుత్ తీగలు కిందకి వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయని వీధి దీపాలు రాత్రి పగలు అన్న తేడా లేకుండా నిరంతరాయంగా వెలుగుతున్నందున పంచాయతీలపై అదనపు భారం పడుతుందని సర్పంచ్ కొండయ్య ఆందోళన వ్యక్తం చేశారు. శిధిలావస్థకు చేరి కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభాలు తొలగించి కొత్త స్తంభాలు వేయాలన్నారు. సమస్యలన్నీ వెంటనే పరిష్కారం చేయాలని ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు విద్యుత్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. గృహానికి సొర విద్యుత్ పలకాలు పెట్టుకునే వారు రూ.20వేలు చెల్లించి అనుమతి పొందిన తర్వాత స్థానిక బ్యాంకులు వారు లక్ష రూపాయలు రుణం మంజూరు చేస్తారని, అందులో రూ.79వేలు సబ్సిడీ రూపంలో కేంద్ర ప్రభుత్వ వేస్తుందని, ఈ అవకాశం అందరూ సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. గుడ్లూరు మండలంలో విస్తరిస్తున్న జ్వరాలు అదుపు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను ఎంపీడీఓ కోరారు. ఇంటింటికి తిరిగి క్లోరిన్ మాత్రలు సరఫరా చేయాలన్నారు. జ్వరాలు డెంగ్యు, మలేరియా, టైఫాయిడ్ వివరాలకు సంబంధించిన పరీక్షలు చేయటానికి అన్ని సౌకర్యాలు ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రంలో ఉన్నాయని, ప్రతి ఒక్కరూ లక్ష పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు పొందవచ్చని వైజాగ్ డాక్టర్ మారుతీరావు సర్పంచ్‌లకు విజ్ఞప్తి చేశారు. ప్రైవేటు వైద్యశాలలకి రోగులు ఎవరు వెళ్ళరాదని ఈ సందర్భంగా డాక్టర్ ఎంఆర్పీరావు విజ్ఞప్తి చేశారు. గుడ్లూరు మండలంలో భూములు రీ సర్వే వేగంగా చేస్తున్నామని ఇప్పటికి ఎనిమిది గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేయడం జరిగిందని రీ సర్వే వెంటనే చేయాలని 150 మంది రైతులు అర్జీలు సమర్పించాలని తహశీల్దార్ జి.స్వర్ణ తెలిపారు. ఏవో రవికుమార్, ఏపీవో అబ్దుల్, పశు సంవర్ధకశాఖ ప్రతినిధి గోవర్ధన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాగర్, పీఆర్ ఏఈ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలు తీవ్రతరం చేయాలి



**సైదాపురం, నవంబర్ 7, ప్రభాతవార్త :** అమరవీరుల స్ఫూర్తితో భూమి పోరాటాలు తీవ్రతరం చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి సీపీ పోలయ్య తెలిపారు. సైదాపురంలోని పార్టీ కార్యాల యంలో కే.రమేష్ అధ్యక్షతన అమరవీరుల వర్ధంతి సభ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలయ్య మాట్లాడుతూ నవంబర్ 1 నుంచి 9వరకు ఏపీ వ్యాప్తంగా అమరవీరుల వర్ధంతి సభలు నిర్వహించాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసి కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సభ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.అంకయ్య, చంగళరావు, పందిటి వెంకటయ్య, వై.సుధాకర్, సీహెచ్ రవి, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## నలుగు కార్యక్రమలో నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి



**సైదాపురం, నవంబర్ 7, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గంగదేవిపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు ఏ.వెంకటేశ్వర్లు కుమార్తె పూర్ణ వివాహ కార్యక్రమంలో భాగంగా ముందుగా జరిగే నలుగు కార్యక్రమానికి వెంకటగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కు మార్ రెడ్డి గంగదేవిపల్లి గ్రామానికి చేరుకుని నూతన వధువుని గురువారం ఆశీర్వదించారు. ఆయన వెంట మండల నాయకులు గోగినేని శివకుమార్, రామ్‌గోపాల్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, పెంచలయ్య తదితర నాయకులు ఉన్నారు.

## శివాలయం చుట్టూ పరిశుభ్రత



**విడవలూరు, నవంబర్ 7, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో వెలసియున్న శ్రీగంగా కామాక్షి దేవి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయం ఆవరణంలో చెట్లు తొలగించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహణ అధికారి యానాదయ్య మాట్లాడుతూ కార్తీక మాసంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఆలయ ప్రాంగణంలో చెట్లను తొలగించి శుభ్రపరిచారు.

## నేడు విడవలూరులో గ్రామసభ

**విడవలూరు, నవంబర్ 7 ప్రభాతవార్త :** మండల కేంద్రలో గ్రామ సచివాలయంలో రీ సర్వే గ్రామసభ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించునున్నట్లు ఇంచార్జ్ తాసిల్దార్ స్ఫూర్తి రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రీసర్వేలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే స్వచ్ఛందంగా తెలిపి తెలుసుకోవాలన్నారు. రైతులు గ్రామ సభకు హాజరై సమస్య లను పరిష్కారం చేసుకోవాలని కోరారు.

## 12న సర్వ సభ సమావేశం



**విడవలూరు, నవంబర్ 7, ప్రభాతవార్త :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ సమావేశం ఈనెల12 తేదీన జరుగునున్నట్లు ఎంపీడీవో నగేష్ కుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అభివృద్ధి సంక్షేమ, గ్రామ సమస్యలు ముఖాముఖిగా తెలియజేయడం జరుగుతుంది.మండలంలో ఎంపీటీసీ, సర్పంచులు, కో ఆప్షన్ నెంబర్, అన్ని శాఖ అధికారులు తప్పనిసరి హాజరుకావాలని కోరారు.

## వెంకటరెడ్డిపల్లిలోపొలం పొలంబడి



**కలువాయి నవంబర్ 7 ప్రభాతవార్త :** మండలంలోని వెంకటరెడ్డిపల్లి ,కుల్లూరు గ్రామాలలో గురువారం పొలం బడి కార్య క్రమాన్ని రైతులతో కలిసి మండల వ్యవసాయాధికారి ప్రతాప్ నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులకు రానున్న వ్యవసాయ పనులపై తీసుకోవల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. అదే విధంగా ప్రాథమిక సహకార కేంద్రం లేని గ్రామాలలో రైతు సేవా కేంద్రాల పరిధిలో యూరియా కావల్సిన రైతు ముందుగా నగదు చెల్లించినట్లు అయితే యూరియాని సరఫరా చేయడం జరుగుతుందని రైతులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో రైతులు, వ్యవసాయసిబ్బంది పాల్గొన్నారు.

## అన్నగారిపాలెంలో నారాయణ వైద్యశాల వైద్యశిబిరం



**కావలి, నవంబర్07 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం అన్నగారిపాలెంలో మంత్రి పొంగూరు నారాయణ, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలు ఉచిత మెడికల్ శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణ వైద్యశాల వైద్యులు రోగులను పరీక్షించి సలహాలు అందచేశారు. పంచాయితి కార్యదర్శి షేక్.అబ్దుల్ సమద్, టిడిపి నాయకులు పులి రమేష్, పులి సుధాకర్, మావిళ్ల వెంకటరమణయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్తీక మాసానికి పంచారామాలకు, శ్రీశైలం, అరుణాచలంకు ప్రత్యేక బస్సులు



**కావలి, నవంబర్07 ప్రభాతవార్త :** కార్తీకమాసంను పురస్కరించుకుని భక్తులు, ప్రజల కోరికమేరకు ప్రముఖ శైవక్షేత్రాలైన పంచారామాలు, శ్రీశైలం, అరుణాచలంలకు ప్రత్యేక ఆర్టీసి సర్వీసులను నడుపుతున్నట్లు కావలి ఆర్టీసి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. శ్రీశైలంలో వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి దర్శనార్ధం కావలి డిపోనుండి ప్రత్యేక బస్సులు నవంబర్‌మాసం 10, 17, 24వ తేదీల్లోని ఆదివారాల్లో నడుపుతున్నామన్నారు. సోమవారం స్వామి దర్శనానంతరం తిరిగి కావలికి బయలుదేరతాయన్నారు. టికెట్టు ధర రానూ,పోనూ 800రూపాయలు మాత్రమేనన్నారు. ఆన్‌లైన్ రిజర్వేషన్‌కూడా పొందవచ్చునన్నారు. అలాగే అరుణాచలం గిరి ప్రదక్షిణ కొరకు నవంబర్ 14వతేదినాడు ప్రత్యేక బస్సు ఏర్పాటుచేశామన్నారు. టికెట్టు ధర రానూ,పోనూ 1400ల రూపాయలు ఉంటుందన్నారు. పంచారామక్షేత్రాలైన అమరారామం, సోమరామం, క్షీరారామం, ద్రాక్షారామం, కుమారారామంలు ఒకేరోజు దర్శనం చేసుకునే విధంగా ఏర్పాటుచేస్తున్నామన్నారు. ఈ నెల 10, 17, 24వ తేదీల్లో ప్రత్యేక బస్సులు ఏర్పాటుచేస్తున్నామన్నారు. పంచారామక్షేత్రాలకు టికెట్టుధర 2200ల రూపాయలు ఉంటుందన్నారు. మిగిలిన వివరాలకు ఆర్టీసి అధికారులను సంప్రదించాలన్నారు.

## గ్రామాల్లో పారిశుద్యంపై దృష్టిపెట్టండి

**బిట్రగుంట,నవంబర్7,ప్రభాతవార్త:** బోగోలు మండలంలోని మేజరు,మైనర్‌గ్రామ పంచాయతీల్లో పారిశుద్యంపై దృష్టిపెట్టాలని పాలకులు సంబందితశాఖ అదికారులకు విజ్ఞప్తిచేస్తున్నారు.ఇటీవల కురుస్తున్న వర్షాలవల్ల గ్రామాల్లో రోడ్లపై చెత్తాచెదారం పేరుకుపోవడంతో దోమలు వృద్ధిచెంది వాటి బెడద తీవ్రంగ వుంటుందని ప్రజానీకం ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.దోమల్ని నిర్మూలించకపోతే వాటివల్ల సంక్రమించే వ్యాదులు ఎక్కడ ప్రబలుతాయోనని ఆందోళన వక్తంచేస్తున్నారు.గతంలో ప్రతి శుక్రవారం డ్రైడేగ ప్రకటించి ప్రతి ఇంటిని ఆరోగ్య,పంచాయతిసిబ్బంది పరిశీలించి ప్రజలకు పలు సూచనలు ఇచ్చేవారని దీనివల్ల వ్యాధులు ప్రబలకుండ అదుపులో వుండేవన్నారు.దీనిపై మండలస్థాయి అధికారులు స్పందించి సత్వరమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కలువాయిలో జోరుగా టిడిపి సభ్యత్వ నమోదు



**కలువాయి నవంబర్ 7 ప్రభాతవార్త :** వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణా ఆదేశాల మేరకు కలువాయిలో ఇంటింటికిఇవెళ్ళి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పెంచల కోనట్రస్టుబోర్డు మాజీ సభ్యులు పార్టీ మండల నాయకులు చల్లా రఘురామిరెడ్డి నిర్వహించగా కార్యకర్తలు అభిమానులు ఈ కార్య క్రమంలో పాల్గొని జోరుగా సభ్యత్వాలు నిర్వహించారు.

## ప్రధానమంత్రి సూర్యఘర్ యోజనపై సమీక్ష



**సైదాపురం, నవంబర్ 7, ప్రభాతవార్త :** స్థానిక ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకంపై ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ పంచాయతీ కార్యదర్శులకు, ఇంజనీరింగ్, వెల్ఫేర్ అసిస్టెంట్లకు విద్యుత్ శాఖ జేఎల్‌ఎంలకు గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన కింద సోలార్ రూఫ్‌టాప్ నిర్మించుకుని వినియోగంలోకి తీసుకువచ్చేందుకు సంబంధించి సమీక్ష నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఒక కిలో వాట్ నిర్మించుకుంటే రూ.75వేలు, 2కిలోవాట్‌కి రూ.1.50లక్షలు, 3 కిలోవాట్‌కు రూ.2.25లక్షలు ఖర్చు అవుతుందని, దీనికి సంబంధించి 10శాతం చెల్లించాల్సి ఉంటుందని మిగతా 90శాతం జాతీయ బ్యాంకులు ద్వారా రుణాలు పొందవచ్చని ఆయన తెలిపారు. తదుపరి 225 యూనిట్ తీసుకుంటే సుమారు రూ.78వేలు సబ్సిడీ రూపంలో పొందవచ్చని ఆయన అన్నారు. ఈ పథకం గృహ వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుందని ఆయన తెలిపారు.

## విడవలూరులో అన్నదానం



**విడవలూరు, నవంబర్ 7, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో వెలసియున్న శ్రీ దత్తాత్రేయ సాయిబాబాకు కార్తీక మాసం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. స్వామి వారికి ఉదయం అభిషేకం, పాలాభిషేకం, కుంకుమ అర్చన, పూల అలంకరణ చేశారు. భక్త భజన మండలి వారిచే భక్తి గీతాలు ఆలపించారు. మధ్యాహ్నం అన్నదాన, రాత్రిపల్లకి సేవ కార్యక్రమాలు ఉభయకర్తలుచే ఏర్పాటు చేశారు. భక్తులు, అయ్యప్ప భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మధు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## డిబియస్ కళాశాలలో రెండవరోజు జిల్లాస్థాయి కబాడి పోటీలు



**కావలి, నవంబర్07 ప్రభాతవార్త :** కావలి డిబియస్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణంలో రెండవరోజు అయిన గురువారం జిల్లాస్థాయి కబాడి పోటీలు జరిగాయి. స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో అండర్19, 68వ అంతర్‌జిల్లాస్థాయి కబాడిపోటీల కార్యక్రమంలో ఈ రోజు ముఖ్య అతిధిగా దామిశెట్టి సుధీర్‌నాయుడు పాల్గొన్నారు. క్రీడల్లో రాణిస్తే క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. రెండవరోజు ఈ పోటీల్లో సెమిఫైనల్స్ 13 జిల్లాల నుండి వచ్చిన కబాడి జట్లల్లో రెండవరోజు 7 టీమ్‌లు సెమిఫైనల్స్‌కిరాగా ఈస్ట్‌గోదావరి వర్సెస్ నెల్లూరుకు ఫస్ట్ సెమిఫైనల్ జరిగింది. ఈ సెమిఫైనల్‌లో ఈస్ట్‌గోదవరి గెలిచి ఫైనల్‌కు చేరుకుందని, అండర్19 స్కూల్‌గేమ్స్ ఆర్గనైజర్ కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.వి.రావు, టీచర్స్ ఆర్ఐఓ శ్రీనివాసులు, స్టేట్ కబాడి అబ్జర్వర్ గంగాధర్, నెల్లూరుజిల్లా అండర్19 ఆర్గనైజింగ్ కార్యదర్శి శిరీష, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి సత్యనారాయణ, జెబి కళాశాల ఫిజికల్ డైరక్టర్ ప్రసాదరెడ్డి, జెడ్పిహెచ్‌యస్ స్కూల్ పిడి చిరంజీవి, డిబియస్ కళాశాల ఏఓ జి.రమేష్‌బాబు, ఫిజికల్ డైరక్టర్ దాసరి శివసాగర్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు పక్షపాతి ఆచార్య యన్‌జి రంగా ఎడి నాగరాజు



**కావలి, నవంబర్07 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో ఆరు దశాబ్దాలపాటు పార్లమెంటు సభ్యుడుగా, రైతు పక్షపాతిగా ఆచార్య యన్‌జి రంగా అందరికి ఆదర్శప్రాయుడని కావలి వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు నాగరాజు తెలిపారు. ఆచార్య యన్‌జి రంగా జయంతి సందర్భంగా కావలి వ్యవసాయశాఖ సహాయ సంచాలకుల కార్యాలయంలో గురువారం ఘనంగా జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎడి నాగరాజు మాట్లాడారు. రైతుల సంక్షేమం కొరకు, గ్రామీణాభివృద్ధికి నిరంతరం అభివృద్ధి జరగాలని కలలుగన్న ఆచార్య యన్‌జి రంగా ప్రజాప్రతినిధులకు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త యం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ ఆచార్య యన్‌జి రంగా గుంటూరుజిల్లా పొన్నలూరులో జన్మించి కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో ఉన్నతవిద్యను అభ్యసించారన్నారు. 1930వ సంవత్సరంనుండి 1991 వరకు ఆరు దశాబ్దాలు పార్లమెంటు సభ్యుడిగా పనిచేసి జమిందారివ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. స్వర్గీయ బొమ్మారెడ్డి సత్యన్నారాయణమూర్తితో కలిసి శ్రీకాకుళంనుండి మద్రాసువరకు రైతుయాత్రను నిర్వహించారన్నారు. వారు చేసిన కృషికి భారతప్రభుత్వం పద్మవిభూషణ్‌తో సత్కరించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆచార్య రంగా విశ్వవిద్యాలయంగా నామకరణం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కావలి వ్యవసాయశాఖ అధికారి ఎ.లలిత, రైతులు, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల సమావేశం 9న

**మర్రిపాడు, నవంబర్7ప్రభాతవార్త:** మర్రిపాడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం 9వ తేదీ శనివారం జరుగుతుందని ఎంపిడిఓ వై.వి.నాగేశ్వరప్రసాద్ తెలిపారు.మండల పరిషత్ కారా ్యలయంలో ఉదయం 10.30గంటలకు సమావేశం జరుగుతుందని కావున మండలంలోని ఎంపిటిసి సభ్యులు, కో-ఆప్టెడ్ సభ్యులు, పంచాయతీ సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సమావేశానికి హాజరు కావాలని ఎంపిడిఓ కోరారు.

## చంద్రపడియ,కిస్తీపురం రోడ్డు మరమ్మత్తులు



**వింజమూరు, నవంబర్7ప్రభాతవార్త:** వింజమూరు మండలంబుక్కాపురం పంచాయతీ పరిధిలోని చంద్రపడియ, చింతలపాళెం, కిస్తీపురం రహదారి మరమ్మత్తు పనులను గురువారం చేపట్టారు. సుమారు 5కిలోమీటర్లు నిడివి కలిగిన ఈ రహదారి 1100 మీటర్లు తారురోడ్డు నిర్మాణం , మిగిలిన ది రోడ్డు మరమ్మత్తులు చేపడతామని కాంట్రాక్టర్ చల్లావెంకటేశ్వర్లు తెలిపారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చొరవతో 29లక్షల రూపాయలతో రోడ్డు మరమ్మత్తులను చేపడతామన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు లక్కు వెంకటేశ్వర్లు, మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## మంత్ర జపం వలన దేవతాశక్తి రాజరాజేశ్వరనాందస్వామి



**సంగం నవంబర్ 7 ప్రభాతవార్త :** సంగం తిరమన కొండపైన శ్రీరాజరాజేశ్వరీ దేవి జ్ఞాన పీఠంలో లోక కళ్యాణార్ధం విశ్వశాంతి ధర్మ సంస్థానార్ధం,పాడిపంటల వృద్ధికోసం 36 వ రోజు శ్రీ లలితా రుద్రమ హోయజ్ఞం భక్తి శ్రద్దలతో నిర్వహించారు.ఈకార్యక్రమంలో రాజరాజేశ్వరానందస్వామి భక్తుల నుద్దేశించి మాట్లాడుతు ప్రతి మనిషికి కష్టసుఖాలు అని వార్యమని అన్నారు. మనకు వచ్చే సమస్యలు బందువులకు,స్నేహితులకు చెప్పుకొని బాధపడేదానికి ముందు శివపార్వతులకు చెప్పుకుంటే పరిష్కారం దొరుకుతుందని అన్నారు. ఓం నమఃశివాయ, ఓం నమోనారాయణ శ్రీమాత్రేనమః , నమో వెంకటేశయ అనే మంత్ర జపానికి అపారమైన దైవశక్తి ఉందని అన్నారు. మంత్ర జపం వలన కార్యసిద్ది జరుగుతుందని అన్నారు. మంత్ర జపం వలన శరీరంలో అగ్ని పెరగుతుందన్నారు. మంత్ర జపం వలన మాంసపిండం మంత్ర పిండం అవుతుందని మనిషికి దైవిక గుణాలు ప్రాప్తిస్తాయని తెలిపారు. భక్తులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ




**సైదాపురం, నవంబర్ 7, ప్రభాతవార్త :** సైదాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యులు నిత్యప్రశాంతి, హర్షిత ఆధ్వర్యంలో జాతీయ క్యాన్సర్ వ్యాధిపై గురువారం వైద్య సిబ్బందితో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి నిత్యప్రశాంతి మాట్లాడుతూ ఎవరికైనా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు కనిపించినప్పుడు తక్షణమే వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. వైద్య సిబ్బంది ఇంటి వద్దకు వచ్చినప్పుడు వారికి ప్రజలు సహకరించి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆమె అన్నారు.

## ఆక్రమణలు తొలగిస్తాం తహసిల్దార్ స్ఫూర్తి



**విడవలూరు నవంబర్ 7, ప్రభాతవార్త :** మండలం ఊటుకూరు గ్రామ పంచాయతీలో ముస్లింలకు కేటాయించిన స్మశానస్థలం ఆక్రమణకు గురైన ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇన్చార్జి తహసిల్దార్ స్ఫూర్తి రెడ్డి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్మశాన స్థలం విఆర్ఓ, సర్వేయర్లను పంపి సర్వే చేయించి పూర్తి నివేదిక స్వీకరించి పై అధికారులకు తెలియపరచి తదుపరి ఆక్రమణ తొలగించడం జరుగుతుందని తెలియజేశారు.

## టిడిపి నేతలపై దాడి

**కొడవలూరు విడవలూరు నవంబర్ 7 ప్రభాతవార్త :** మండలం రామన్నపాలెం గ్రామ సీనియర్ టిడిపి నేత డేగ దయాకర్ రెడ్డి పై దాడి చేయడం దారుణమని ఎస్సీ సెల్ మాజీ మండల అధ్యక్షులు తువ్వార ప్రవీణ్ కుమార్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి పార్టీ కార్యాలయం నిర్మించాలని పనులు సాగిస్తుంటే స్థానిక వైసిపి నాయకులు కాకి శ్రీనివాసులు అడ్డుకుని దాడి చేయడం బాధాకరమైన విషయం అని తెలియజేశారు. అదేవిధంగా అడ్డొచ్చిన వారిపై కూడా దారుణంగా ప్రవర్తించి దాడి చేశారని స్థానిక ఎస్సై కోటిరెడ్డికి ఫిర్యాదు చేసి దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ ,అసైన్మెంట్ భూములపై ఆక్రమ దారుల డేగ కన్ను..

**ఎకరాలు రికార్డు తారుమారు..**
**ఫ్రీ హోల్డ్ ,రిసర్వే సమయంలో వి ఆర్ ఓ,విలేజ్ సర్వేయర్‌ల చేతివాటం..**
**పి జి ఆర్ ఎస్ కు ఎక్కువగా రెవెన్యూ సమస్యలు..**
**రికార్డులు తారు మారు చేసిన అధికారుల పై చర్యలు ఉంటాయా...??**






**నెల్లూరు అర్బన్, నవంబర్ 7, ప్రభాతవార్త :** బంతిలో కూర్చుంటే వడ్డించేవాడు మనవాడైతే చివర్లో కూర్చున్నమనకు అన్ని వడ్డిస్తారు అని సామెత ఊరకనే అనలేదు ఇందుకు నిదర్శనం ప్రభుత్వ ,అసైన్ మెంట్ భూములు అక్రమిస్తున్న వారికి గ్రామస్థాయిలో తళారులు,వి ఆర్ ఓ , విలేజ్ సర్వేయర్‌లు సహకరిస్తున్నారు అని ప్రజా సమస్యల పరిష్కర వేదిక లో అర్జీలు వస్తున్నాయి. కొత్త గా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత వరుసగా నిర్వహిస్తున్న ప్రజా సమస్య పరిష్కార వేదిక నందు వందల ,వేల సంఖ్యలో అర్జీలు సమర్పిస్తున్నారు. ఎక్కువగా రెవెన్యూ సమస్యలు వస్తున్నాయి. నెల్లూరు కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహిస్తున్నటువంటి ప్రజా దర్బార్ పరిష్కార వేదికలో జిల్లా అధికారులకు అర్జీదారులు అర్జీలు జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్, ఆర్ డి ఓ లకు సమర్పించిన తిరిగి మరల అదే అర్జీలు పునరావృతం కావడంతో ఉన్నత స్థాయి అధికారులు రీఓపెన్ కాకుండా చూడాలని, కావాలంటే అర్జీ దారుడ్ని పిలిపించి మాట్లాడాలని చెబుతున్న క్షేత్రస్థాయిలో ఇందుకు భిన్నంగా అధికారులు వ్యవహరిస్తున్నారు. అధికారులు గతంలో తీసుకున్న ఒక ఫోటోతో మరల ఫీల్డ్ మీదికి వెళ్ళకుండానే వెళ్ళినట్టుగా ఆ ఫోటోనే తిరిగి తిరిగి పెట్టి సమస్య కాల పరిమితి రెండు రోజులు ముందు దృష్టి పెట్టి ఎండార్స్మెంట్ ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. ఈ విషయంపై మరల అర్జీదారులు సమస్యలతో మరల తిరిగి కలెక్టర్ కలెక్టరేట్ లో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కరా వేదిక కు విచ్చేస్తున్నారు. ఇటీవల కలువాయి మండలం దాచూర్ గ్రామం సర్వేనెంబర్ 989లొ 200 ఎకరాలు మేత పోరంబోకు భూమి ఉండగా అందులో దర్జాగా ఫేక్ డాక్యుమెంట్స్ తో 70 ఎకరాలు ఒక్కొక్కరు నాలుగు నుంచి ఆరు ఎకరాలు నిమ్మ తోట ,మామిడి తోట,మినుము వేసి దర్జాగా అక్రమించేసారు .గ్రామస్థాయిలో రెవెన్యూ అధికారులు తలార్ల ప్రోత్బలంతోనే ఇలా జరుగుతుందని దాచూరు గ్రామస్తులు తెలిపారు. అదేవిధంగా కలువాయి మండలం కుల్లూరు లో 659/2 లో ఇటీవల అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఎటువంటి పత్రాలు లేకుండానే యాభై రూపాయలు వంద రూపాయలు స్టాంపులు ఒకరికి ఒకరు రాసుకున్నట్లు చూపి సుమారు 1. 50 సెంట్లు ఆక్రమించారు. అలాగే గతంలో పనిచేసిన ఉయ్యాలపల్లి గ్రామ విఆర్వో ,కుల్లూరు కు కూడా ఇన్చార్జి గా పనిచేసి రీ సర్వే సమయంలో 64 ఎకరాలు ఫ్రీ హోల్డ్ రైట్స్ కల్పించి పట్టాలు ఇచ్చినట్టు పీ జి ఆర్ ఎస్ నందు అదే గ్రామానికి చెందిన వ్యక్తి అర్జీ సమర్పించారు. కలువాయి మండలం లో 1128 ఎకరాలు ఫ్రీహోల్డ్ పంపిణీ చేయగా 1063 ఎకరాలు రికార్డు పరంగా కరెక్ట్ అని 64 ఎకరాలు రికార్డు లకు విరుద్ధంగా ఉన్నాయని కలువాయి తహశీల్దార్ కలెక్టర్‌కి నివేదిక ఇచ్చి ఉన్నారు. ఇక జిల్లాలో ఎన్ని ఎకరాలు ఫ్రిహోల్డ్ పట్టాలు ఇచ్చి ఉన్నారో ...ఉయ్యాలపల్లి నందు 24 ఎకరాలు మజారా గ్రామమైన కోటూరుపల్లి నందు 25 ఎకరాలు, కుల్లూరు నందు 1.75,పర్లకొండ 12 ఎకరాలు రికార్డు తారుమారు చేశారు. ఇటీవల ఈ విఆర్ ఓ ని సంగం మండలం బదిలీ చేశారు.మరల చేజెర్ల మండలం నాగవెల్లటూరు కు డిప్యూటేషన్ వేయించుకున్నాడు. మరల గతంలో పని చేసిన చోట చేసిన తప్పిదాలు బయటకు వస్తాయి అని ఏమో వెంటనే కలువాయి మండలం కుల్లురుకు డిఫుటేషన్ వేయించుకున్నాడు.వెంకటగిరి ఎంఎల్ఏ కి తెలియకుండా ఆర్డర్ వేయించుక్నున్నందుకు డెప్యూటేషన్ రద్దు అయింది మరల వెనక్కి వెళ్లవలసి న పరిస్థితి రికార్డు లు తారు మారు చేసిన అధికారుల పై చర్యలు ఉంటాయో , ఉండవో వేచి చూడాలి.అదే విధంగా కుల్లురు గ్రామ విలేజ్ సర్వేయర్ సైతం రిజర్వే సమయంలో కొటురుపల్లి నందు అతని సొంత గ్ర్నామ లో ఎల్ పి ఎం నెంబర్ 31 నందు మేత పోరంబోకు భూమి లో 5ఎకరాలు నిమ్మచెట్లు వేసుకున్నారని , కుల్లురు నందు ఇటీవల సర్వే నెంబర్ 663 న ఎఫ్ లైన్ కి చలన కట్టిన వెక్తికి కొలత వేయకుండానే వేసినట్టు చూపి ఎఫ్ లైన్ క్లోజ్ అయినట్టు చూపారని అత్మకూరు ఆర్ డి ఓ కి ఫిర్యాదు కూడా అందింది. అదే సమస్య పరిష్కారం కాకపోగ మరల ప్రజా దర్బార్ నందు ఫిర్యాదు అందింది.ఇటీవల ప్రజా దర్బార్ నందు ఇచ్చిన ఒక అర్జీ దారుడిని జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ స్వయంగా పిలిపించి మాట్లాడి సమస్య పరిష్కరించారు. జిల్లా స్థాయి అధికారులు అర్జీ దారులని పిలిచి పరిస్కరిస్తుంటే మండలాల్లో ,గ్రామాల్లో క్షేత్ర స్థాయి అధికారులు వ్యవహార శైలి బాగాలేదు అని అర్జీదారులు అంటున్నారు.

## శ్రీ శృంగేరి పీఠాధిపతులు రాక 16న



**అనంతసాగరం,నవంబర్7ప్రభాతవార్త:** ఈనెల 16న శ్రీ శృంగేరి పీఠాధిపలుతు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి మహాస్వామి రానున్నట్లు శ్రీసోమేశ్వరస్వామి వంశ పారంపర్య ఆలయ ధర్మకర్త ఉప్పల విజయ్‌కుమార్ గురువారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021-22 లో నివార్ తుఫాన్ ప్రభావంతో శ్రీసోమేశ్వరస్వామి ఆలయం పూర్తిగా ధ్వంసమైన సంగతి తెలిసిందే. అయితే 2024సార్వత్రిక ఎన్నికల్లో ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా ఆనం రామనారాయణరెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చుకుంటూ ఆఫ్రాన్ పనులు సోమేశ్వర ఆలయం పునర్నిర్మాణం పనులు చేపట్టారన్నారు.ఇందులో భాగంగా ఈనెల 16న శ్రీశృంగేరి పీఠాధిపతులు విధుశేఖరభారతిమహాస్వామి ,దేవాదాయ, ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి చేతుల మీదుగా శ్రీకామాక్షి సమేతసోమేశ్వర స్వామి ఆలయం పునర్నిర్మాణం శంఖుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఆలయ పూర్వ వైభవానికి కృషి చేసిన దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డికి, టిడిపి అధ్యక్షుడు , రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో ప్రజలు, భక్తులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## ఉరేసుకుని వ్యక్తి మృతి

**విడవలూరు, నవంబర్ 7, ప్రభాతవార్త :** మండలం ఊటుకూరు గ్రామంలో ఉరేసుకుని మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇరవ రాజు శేఖర్ (35) అనే వ్యక్తి నాలుగు రోజుల క్రితం ఇంటిలోని ఉరేసుకుని చనిపోవడం జరిగింది. చుట్టుపక్కల వాళ్ళకు దుర్వాసన రావడంతో గమనించి పోలీస్ స్టేషన్ కు సమాచారం తెలపడంతో హుటాహుటిగా సంఘటన స్థలానికి చేరుకున్నామన్నారు. మృతుడిని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

## నూకసానిని కలిసిన టీడీపీ నాయకులు



**ఉలవపాడు, నవంబర్ 7, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీని సింగరాయకొండ గాలి హరిబాబు గెస్ట్ హౌస్ లో ఉలవపాడు మండలం కృష్ణాపురం గ్రామ టీడీపీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం మాజీ తెలుగు యువత కందగడ్డల సాయి వరుణ్, కృష్ణాపురం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చక్రవర్తుల విజయ్‌బాబు, నాయకులు మందాడి వినోద్, వెంకటేశ్వర్లు, కొల్లి గంగరాజు తదితరులు కలవడం జరిగింది.

## కావలి ప్రముఖ వైద్యులు డాక్టర్ బెజవాడను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**కావలి, నవంబర్ 7 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని ప్రముఖ వైద్యనిపుణులు డాక్టర్ బెజవాడ రవికుమార్ నివాసానికి వెళ్లి గురువారం వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. డాక్టర్ బెజవాడ ఆరోగ్యం బాగలేక చికిత్స పొంది ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకుని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి వైసిపినే తలతో వెళ్లి పరామర్శించారు. డాక్టర్ నివాసంలో కొంతసేపు ముచ్చటించారు. మాజీ ఎమ్మెల్యే వెంట వైసిపి పట్టణ అద్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, వైసిపినేతలు సుధాచారి, నాగాచారి, నల్లూరు వెంకటరమేష్, గుర్రం వెంకటేశ్వర్లు (జివి), తదితరులు పాల్గొన్నారు.

## డిప్యుటేషన్లపై విచారణ



**నెల్లూరు, నవంబర్ 7, ప్రభాతవార్త-వైద్యం** జిల్లా, వైద్య ఆరోగ్య శాఖలో డిప్యుటేషన్లకు సంబంధించి పూర్తి స్థాయిలో క్షుణ్ణంగా విచారణ జరుగుతోంది. ఆరోగ్యశాఖ రాష్ట్ర డైరక్టర్ ఆదేశాల మేంకు జేడీ కామేశ్వరప్రసాద్ రెండో రోజు గురువారం సైతం సంతపేటలోని వైద్య శాఖలో విచారణ చేపట్టారు. డిప్యుటేషన్లకు సంబంధించి సింగపల్లి గ్రామం పేరుతో జయరాముడు అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. అయితే ఫిర్యాదు దారుడు మాత్రం విచారణకు హాజరు కాలేదు. అయినప్పటికి విచారణను ముమ్మరం చేశారు. విచారణలో ప్రధానంగా నిబంధనలు ఉల్లంఘించి డిప్యుటేషన్లు ఎలా చేశారని అధికారి ప్రశ్నించారు. డీఎంహెచ్ఓ డాక్టర్ పెంచలయ్య మాట్లాడుతూ ముగ్గురు డాక్టర్లు మృతి చెం దారని తెలిపారు. ఆ స్థానంలో వైద్య సేవలు ఆగకుండా ఉండేందుకు సర్దుబాటు చేయాల్సి వచ్చిందని తెలిపారు. కృష్ణాపురం పీహెచ్‌సీలో డాక్టర్ విధులకు దు మ్మా కొట్టి ఉన్నత చదువులకు వెళ్లితే ఎందుకు ఉన్నతాధికారులకు తెలియచేయ లేదని ప్రశ్నించారు. అలాగే మరొక పీహెచ్‌సీలో ఒక డాక్టరమ్మ చెప్పకుండా విదేశాలకు వెళ్లి ఇప్పుడు తిరిగి వచ్చిందని, ఇలాంటి వారి విషయంలో ఎందుకు చూసి, చూడనట్లు వ్యవహారించారని ప్రశ్నించారు. అలాగే డిప్యుటేషన్లపై ఉన్న డాక్టర్లు ఉజ్వల చౌదరి, భాస్కర్, ప్రమోద్‌లు గురించి ఆరా తీశారు. హెల్త్ అ సిస్టెంట్లు పలువురు డీఎంహెచ్ఓ కార్యాలయంలో ఎందుకు ఉన్నారని ప్రశ్నిం చారు. విచారణపై జేడీ కామేశ్వర ప్రసాద్‌ను వివరణ కోరగా దర్యాప్తు చేస్తు న్నానని తాను ఈ విషయంలో ఏమి మాట్లాడబోనన్నారు. నివేదికను మెడికల్, హెల్త్ డైరక్టర్‌కి అందజేస్తానన్నారు.

## క్యాన్సర్‌ని నివారించవచ్చు



**నెల్లూరు, నవంబర్ 7, ప్రభాతవార్త-వైద్యం** క్యాన్సర్‌ని ప్రాథమిక దవలోనే గుర్తిస్తే ఆ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మల్లి పెంచలయ్య తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా గురువారం నగరంలో దర్గామిట్టలో ఉన్న ఏసీ సుబ్బారెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి పెంచలయ్య జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ ఏసీఎస్ఆర్ మెడికల్ కాలేజీ నుండి కరెంటు ఆఫీసు సెంటర్ వరకు నర్సింగ్ విద్యార్థులు, ఆశా కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ కొనసాగించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మల్లి పెంచలయ్య మాట్లాడుతూ ప్రస్తుతం ప్రజలకు సంభవిస్తున్న వ్యాధులలో 60శాతానికి పైగా అసంక్రామిక వ్యాధులని, అందులో క్యాన్సర్ మహమ్మారి కూడా ఒకటి అని, క్యాన్సర్ తొలి దశలోనే గుర్తిస్తే పూర్తిగా నివారించవ్చని తెలిపారు. ప్రజలు ధూమపానం, గుట్కాలకు దూరంగా ఉండడం వలన నోటి క్యాన్సర్, పాలిచ్చు తల్లులు తమ బిడ్డలకు పాలివ్వడం ద్వారా రొమ్ము క్యాన్సర్, జన నేంద్రియలు శుభ్రత పాటించడం వలన సర్వైకల్ క్యాన్సర్‌లకు గురి కాకుండా నివారించవచ్చని తెలియజేశారు. క్యాన్సర్ నివారణలో భాగంగా ఈనెల 14వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 18 సంవత్సరాలు పైబడిన వయస్సు వారందరికి ఇంటి వద్దే వైద్య ఆరోగ్య సిబ్బందిచే ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించబడునని ఈ ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్‌లో భాగంగా నోటీ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్‌లను గుర్తించి తగిన చికిత్స అందించే ఉర్పాట్లు చేసేదరు. ప్రజలందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకుని క్యాన్సర్ రహిత సమాజాన్ని నిర్మించుటలో భాగస్వాములు కావాల్సిందిగా పెంచలయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎల్ఎటీఓ డాక్టర్ షేక్ ఖాదర్ వలి, పీఓఆర్‌బీఎస్‌కే డాక్టర్ సుధీర్ కుమార్, డీపీఎంఓ డాక్టర్ రమేష్, డెమో కే.కనకరత్నం, వైద్యాధికారులు డాక్టర్ ప్రమోద్, డాక్టర్ నవీన్, కమ్యూనిటీ పారా మెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## జహీర్‌ని పరామర్శించిన అబ్దుల్ అజీజ్



**నెల్లూరు, నవంబర్ 7, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు నగరంలోని వెంకటేశ్వంపురం దగ్గర ఇరు వర్గాల ఘర్షణలో గాయపడి నగరంలోని చిల్డ్రన్స్ పార్కు సమీపంలో ఉన్న అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 54వ డివిజన్ తెలుగు దేశం పార్టీ ఇన్‌ఛార్జీ జహీర్‌ని రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్, నెల్లూరు జిల్లా తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జహీర్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి రావాలని ఆయన ఆకాంక్షించారు.

## వైద్యశాఖలో పోస్టుల భర్తీకి చర్యలు

**నెల్లూరు, నవంబర్ 7, ప్రభాతవార్త-వైద్యం** జిల్లా వైద్య, ఆరోగ్యశాఖలో ఎన్‌హెచ్ఎం విభాగంలో ఖాళీగా ఉన్న ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మాసిస్టు పోస్టులను కాంట్రాక్టు పద్ధతిలో అలాగే డీఈఓ, ఎల్‌బీఎస్ పోస్టులను అవుట్ సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మల్లి పెంచలయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మెరిట్, రిజర్వేషన్‌ను అనుసరించి పోస్టులను భర్తీ చేస్తామన్నారు. నియామక వివరాలు, దరఖాస్తుల కోసం ఎస్ఎస్ నెల్లూరు ఏపీజీవోవీ.ఇన్/నోటీసు/రిక్రూట్‌మెంట్ అనే వెబ్‌సైట్‌లో పరిశీలించుకోవాలని సూచించారు. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులను డౌన్‌లోడ్ చేసుకుని అన్ని సర్టిఫికేట్లు జత చేసి ఈనెల 11వ తేదీ నుంచి 18వ తేదీ సాయంకాలం 5 గంటల లోపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమర్పించాలని కోరారు. సర్టిఫికేట్లు జతపరచని దరఖాస్తులను పరిశీలించబోమని తెలిపారు.

## క్యాన్సర్‌కు అధునాతన వైద్యం మెడికవర్‌లో ఉచిత క్యాన్సర్ పరీక్షలు




**నెల్లూరు, నవంబర్ 7, ప్రభాతవార్త-వైద్యం** మెడికవర్ సూపర్ స్పెషాలిటీ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌లో అన్ని రకాల క్యాన్సర్‌లకు అత్యాధునిక వైద్య సేవలందిస్తున్నామని మెట్రో నగరాలలో కార్పొరేట్ హాస్పిటల్స్ లో వైద్యం కంటే అంతకు మించిన అధునాతన వైద్యాన్ని అందిస్తున్నామని ఆ ఆసుపత్రి సీనియర్ సర్జికల్ అంకాలజిస్టు డాక్టర్ రమేష్‌బాబు, క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ సెంటర్ హెడ్ డాక్టర్ బిందు భార్గవిరెడ్డిలు తెలిపారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని పురష్కరించుకుని గురువారం మెడికవర్ ఆసుపత్రిలో అవగాహన సదస్సు జరిగింది. అనంతరం విలేకర్ల సమావేశంలో డాక్టర్ రమేష్‌బాబు మాట్లాడుతూ క్యాన్సర్ ఆపరేషన్లు, రేడియేషన్, కీమో సేవలతో పాటు 5 నిమిషాల్లో క్యాన్సర్ గుర్తించే పెట్ స్కాన్ లాంటి సేవలు మెడికవర్‌లో అందిస్తున్నామన్నారు. చెన్నై, ముంబై హైదరాబాద్ లాంటి మెట్రో పాలిటిన్ నగరాల్లోని కార్పొరేట్ ఆసుపత్రిలకు ధీటుగా అంత్యంత క్లిష్టమైన లివర్, పాన్ క్రియాస్ క్యాన్సర్‌లకు విజయవంతంగా ఆపరేషన్లు చేసి రోగులకు నయం చేశామన్నారు. స్త్రీలకు గర్భాశయ అండాలకు సంబంధించి ఇద్దరికి సర్జరీలు చేస్తున్నప్పుడు ఒకే సమయంలో హెపాక్ మిషన్ ద్వారా వేడి నీటితో పొట్టను క్లీన్ చేశామన్నారు. ఇందువల్ల భవిష్యత్తులో అక్కడ క్యాన్సర్ రాదన్నారు. అలాగే గర్భసంచి, ఊపిరితిత్తులు, కిడ్నీ, రెక్టం తదితర ప్రాంతాల్లోని క్యాన్సర్‌లకు లాప్రోస్కోపిక్ ద్వారా క్లిష్టతరమైన ఆపరేషన్లు దిగ్విజయంగా చేశామన్నారు. లంగ్స్‌కు సర్జరీ చేసేటప్పుడు ఒక వేళ గుండెకు ఇబ్బంది కలిగితే అన్ని రకాల స్పెషలిస్టు డాక్టర్లను కాంప్రెహెన్సివ్ ట్రీట్‌మెంట్ ఇక్కడ ఉందన్నారు. అందువల్ల ప్రజలు బయట ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడి సేవలు వినియోగించుకోవాలన్నారు. కన్సల్టెంట్ అంకాలజి డాక్టర్ అవినాష్ మాట్లాడుతూ నోటి క్యాన్సర్‌కు ఆపరేషన్ చేసేటప్పుడు ఒక్కో దఫా నాలుక కొంత భాగాన్ని కట్ చేయాల్సి వస్తుందన్నారు .అలాంటప్పుడు ప్లాస్టిక్ సర్జరీ ద్వారా నాలుకను పునరుద్దరిస్తామన్నారు. అలాగే రొమ్మ క్యాన్సర్‌లో గతానికి భిన్నంగా రొమ్మును తొలగించకుండా ట్యూమర్‌ను మాత్రమే తొలగిస్తామన్నారు. రేడియాలజి అంకాలజిస్టు డాక్టర్ హరికాంత్ మాట్లాడుతూ రేడియేషన్ అంటే కరెంటు పెట్టడం కాదన్నారు. ఎక్స్‌రే కిరణాలు పంపి క్యాన్సర్‌కు చికిత్స అందిస్తామన్నారు. నొప్పి లేకుండా హైఎండ్ టెక్నిక్ ద్వారా రోగులకు ఖచ్చితత్వంతో కూడిన సేవలందిస్తున్నామన్నారు. ప్రతి మంగళవారం ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ సెంటర్ హెడ్ డాక్టర్ బిందురెడ్డి మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా క్యాన్సర్‌పై అవగాహన కలిగించేందుకు ప్రతి మంగళవారం ఇక్కడ ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేస్తున్నామన్నారు. స్క్రీనింగ్ పరీక్షలతో 70 శాతం క్యాన్సర్ కేసులను ముందగానే గుర్తించి వైద్యం చేయించుకోవడం ద్వారా క్యాన్సర్‌ను నివారించవచ్చున్నారు. రూ.2800 విలువ చేసే మేమోగ్రామ్ పరీక్షతో పాటు ఆర్‌బీఎస్, పాప్‌స్మియర్, అల్ట్రాసౌండ్ స్కానింగ్, ఎక్స్‌రే, ఓరల్ కావిటి చెకప్‌లు ఉచితంగా చేస్తామన్నారు. అలాగే ఉచిత గైనకాలజిస్టు, జనరల్ ఫిజిషియన్, డెంటెస్ట్ కన్సల్టేషన్ సేవలందిస్తామన్నారు.

## నేరాల పట్ల అప్రమత్తత అవసరం



**నెల్లూరు క్రైమ్, నవంబర్ 7, ప్రభాతవార్త :** సమాజంలో జరుగుతున్న నేరాలు పట్ల విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండి అప్రమత్తతగా వ్యవహ రించడం అలవర్చుకోవాలని నవాబుపేట సీఐ షేక్ అన్వర్ భాష సూచించారు. నవాబుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీపురం లో ఉన్న వివేకానంద కళా శాలలో శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సైబర్ క్రైమ్స్, లాకింగ్ హౌస్ మానిటర్ సిస్టం , మైక్రో ఫైనాన్స్ నేరాలు వాటి నివారణ , మహిళల పై జరుగు నేరాలు వాటి నివారణ గురించి క్షుణ్ణంగా వివరించారు. చైన్ స్నాచింగ్ విషయంలో విద్యార్థులు మద్దతుగా ఉండాలని సూచించారు.

## దీపం 2 పథకానికి ప్రతి ఒక్కరూ ఈ కె వై సి (ఆధార్ అనుసంధానం) తప్పని సరి



**నెల్లూరు అర్బన్, నవంబర్ 7, ప్రభాతవార్త** గురువారం దీపం 2 పథకం గురించి జాయింట్ కలెక్టర్ ప్రత్యేక పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ కనెక్షన్ గల వారు ఈ కె వై సి చేయకపోతే దీపం 2 పథకానికి అనర్హులు అవుతారనేది అపోహ మాత్రమేనని, ఇందులో ఎటువంటి నిజం లేదన్నారు. అదేవిధంగా గతంలో దీపం 1 పథకంలోని లబ్ధిదారులు, ఉజ్వల, సి యస్ ఆర్, జనరల్ క్యాటగిరి అందరూ ప్రస్తుత పథకానికి అర్హులేనని, వారి అర్హతల మేరకు ఉచిత సిలిండర్ సదుపాయం పొందవచ్చునని తెలిపారు. అయితే జిల్లాలో ఉన్నటువంటి గ్యాస్ కనెక్షన్ కలిగిన 8,41,784 మంది ఈ కె వై సి తప్పినిసరిగా చేయించుకోవాలన్నారు. ఇందుకు ఆయా గ్యాస్ ఏజెన్సీ డెలివరీ బాయ్స్ వద్ద ఉన్న మొబైల్ ద్వారా చేయించుకోవచ్చున్నారు. ఇప్పటివరకు జిల్లాలో ఉచిత సిలిండర్ కొరకు 99,837 మంది బుకింగ్ చేసుకున్నారని, ఇందులో 59,937 మందికి సిలిండర్ డెలివరీ చేసి, సబ్సిడీ మొత్తంను వారి అకౌంట్లలో జమ చేయడం జరిగిందన్నారు. వారి మొబైల్‌కు సబ్సిడీ మొత్తం జమ అయినట్టుగా మెసేజ్ కూడా వస్తుందన్నారు. దీపం 2 పథకం గురించి ప్రజల అనుమానాలు నివృత్తి చేసేందుకు 1967 కాల్ సెంటర్ కూడా ఏర్పాటు చేశామన్నారు. అదే సమయంలో స్థానిక సచివాలయాల ద్వారా నేరుగా వారి సమస్యల గురించి దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. అటువంటి సమస్యలను ప్రత్యేక నెట్వర్క్ ద్వారా వెంటనే పరిష్కరిస్తా మన్నారు. దీపం 2 పథకం క్రింద సబ్సిడీ మొత్తం పొందేందుకు గ్యాస్ బుక్ చేసుకోవడానికి వచ్చే సంవత్సరం మార్చి వరకు గడువుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకట రమణ, ఏసిఓ అంకయ్య ఉన్నారు.

## తప్పిదాలు జరగకుండా గ్రామసభ్య స్ఫూర్తి రెడ్డి




కొడవలూరు (విడవలూరు), నవంబర్ 7 ప్రభాతవార్త మండలం గుండాలం పాలెం గ్రామ పంచాయతీలో రీ సర్వే గ్రామ సభ కార్యక్రమం తహసిల్దార్ స్ఫూర్తి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రీ సర్వే డిటి అరుణ్ కుమార్ రైతుల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. తదుపరి ఆయన మాట్లాడుతూ తప్పిదాలు జరగకుండా బహిరంగ గ్రామసభలు ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. అభ్యంతరాలుంటే నిర్భయంగా దరఖాస్తు చేసుకొని సరి చేసుకోవచ్చన్నారు. మండల సర్వేయర్ శ్రీలత, ఆర్ ఐ సునీల్, వీఆర్వో, టిడిపి నాయకులు అమరేందర్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీకాలనీలో వెలగని విద్యుద్దీపాలతో అవస్థలు



**మర్రిపాడు, నవంబర్7ప్రభాతవార్త:** మర్రిపాడు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో దాదాపు 150కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ఎస్సీకాలనీలోని ఓ ప్రాంతంలో దాదాపు 30కుటుంబాలు జీవనం సాగిస్తున్న ప్రాంతలలతో విద్యుత్‌దీపాలు వెలగక పోవడంతో ఆ ప్రాంతవాసులు ఇబ్బందులు పడుతున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధుల దృష్టికి ఈకాలనీవాసులు తీసుకెళ్ళినా తమ సమస్యలు పరిష్కారం కాలేదని ఈ సందర్భంగా వారు వాపోయారు. నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం, స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి తమకు వీధిలైట్లు ఏర్పాటు కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. వీధిలైట్లు వెలగకపోవడంతో రాత్రిసమయాల్లో విషసర్పాల బెడదతో బెంబేలెత్తి పోతున్నామన్నారు. వీధి దీపాలు లేకపోవడంతో చీకటిలోనే గుపుతున్నామని వాపోయారు. ఇప్పటికైనా స్థానిక ప్రజా ప్రతినిధులు , అధికారులు స్పందించి తమకు వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ఆకాలనీవాసులు కోరుతున్నారు.

## స్వయం సహాయక బృందాలకు రుణాల పై అవగాహన కల్పించండి -అదనపు కమిషనర్ నందన్




**నెల్లూరు కార్పొరేషన్, నవంబర్ 7,ప్రభాతవార్త:** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాలు పొందే వివరాల పై అవగాహన కల్పించి అర్హులైన బృందాలకు రూలు మంజూరు చేయించాలని మెప్మా సభ్యులను నెల్లూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సూచించారు.ఎస్.హెచ్.జి.ప్రి ఫైలింగ్ యాప్(సెల్ఫ్ హెల్ప్ (గ్రూప్) నిర్వహణ పై మెప్మా విభాగం ఇబ్బందికి నగరపాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో గురువారం,శుక్రవారం శిక్షణా తరగతులను నిర్వహించనున్నారు.ఇందులో భాగంగా గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ నందన్ మాట్లాడుతూ స్వయం సహాయక బృందాలకు రుణాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్ ను ప్రతి ఒక్కరూ ఇన్స్టాలు చేసుకుని సభ్యుల వివరాలను అందులో నమోదు చేయాలని సూచించారు.సభ్యుల పూర్తి వివరాలను సేకరించి ఆన్లైన్ విధానంలో యాప్ ద్వారా నమోదు చేసి అర్హులను గుర్తించాలని సూచించారు.స్వయం సహాయక బృం దాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రుణాల వివరా లు,రా యితీలు,ఇతర సబ్సడీలు వంటి పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు సభ్యులకు అవగాహన కల్పించాలని సూచించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలన కోసం కూపొందించిన అమలు చేస్తున్న వివిధ రకాల సంక్షేమ పథకాల వివరాలపై విస్తృతమైన ప్రచారం కల్పించి అర్హులందరికీ రుణాలు అం దేలా తోడ్పడాలని అదనపు కమిషనర్ నందన్ సూచించారు. మెప్మా పిడి,రవీంద్ర,నగరపాలక సంస్థ టి.పి.ఆర్.ఓ.బాలకృష్ణ,మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి: జిల్లా కలెక్టర్



జలదంకి,నవంబర్7,ప్రభాతవార్తః విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించేల ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశించారు.మండలకేంద్రమైన జలదంకి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలను గురువారం ఆయన ఆకస్మికంగ తనిఖీచేశారు.ఈసందర్భంగ విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించి పరిసరాలతోపాటు పరిశుభ్రత అలవాట్లపై ఉపాధ్యాయులు విద్యతోపాటు అవగాహన కల్పించాలని ఆయన సూసించారు.పాఠశాలలో పత్యాంశాలు భోదించే తీరుతోపాటు ఉన్నతపాఠశాల,కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు.నిర్మాణపు పనులు నాసిరకంగ కాకుండ నాణ్యతగ వుండాలని తెలిపారు.అనంతరం బ్రాహ్మణక్రాక అగ్రహారం 9వమైలు దళితవాడలో నిర్మించిన అంతర్గత సిమెంట్ రోడ్లను ఆయన పరిశీలించారు.ఈసందర్భంగ జిల్లా కలెక్టర్ విలేఖర్లతో మాట్లాడుతు జిల్లాలో ఉపాదిహామీపనులు వేగంగ జరుగుతున్నాయని 80కోట్లతో సిమెంట్‌రోడ్లు మినీ గోకులాలు నిర్మాణాలు చేపట్టామని ఈపనులన్నీ రెండు నెలల్లో పూర్తయ్యేల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఉపాదిహామి పనుల్లో ఎక్కువమంది కూలీలు పాల్గొనేల అవగాహన కల్పించాలని అన్నారు.దీనివల్ల గ్రామాలలో అభివృద్ధి పనులు ఎక్కువగ మంజూరవుతాయన్నారు.జిల్లాలోని 500 అంగన్‌వాడి కేంద్రాల్లో మరుగుదొడ్లు,త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఆర్‌డబ్లుఎస్ ఆద్వర్యంలో పనులు మొదలుపెట్టామని ఆయన పేర్కొన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాదాహామి పదకంపై ప్రత్యేక దృష్టిపెట్టినట్లు దీనివల్ల జిల్లాలో 2800వివిద రకాల మనులు ప్రారంబించేందుకు అనుమతులు మంజూరు చేశామన్నారు.ఆయన వెంట కావలి ఆర్‌డిఓ వంశీకృష్ణ,తహసిల్దార్ ప్రమీల,ఎంపిడిఓ బ్రహ్మయ్యతోపాటు వివిద శాఖల అదికారులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పట్ల అప్రమత్తంగా ఉండండి




**సీతారామపురం నవంబర్ 7 ప్రభాతవార్త** ప్రతి ఏటా క్యాన్సర్ బాధితులు అదికమౌతున్నారని క్యాన్సర్ వ్యాధిపట్ల పూర్తి అవగాహన కలిగి ఉండి జాగ్రత్తలు పాటించినట్లయితే క్యాన్సర్ బారిన పడకుండా వుండవచ్చునని వైద్యాధికారిణి ఎ.స్వప్న పేర్కున్నారు. గురువారం మేడమ్ క్యూరి జయంతి సందర్భంగా నేషనల్ క్యాన్సర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు మేడమ్ క్యూరి కనిపెట్టిన రెడియం కోలనియం వంటి పరికరాలు క్యాన్సర్ చికిత్సలో ఎంతో ఉపయోగపడ్డాయని,క్యాన్సర్ వ్యాధి అధికమౌడానికి అవగాహన లేకపోవడం ఆహార అలవాట్లు,శరీరక శ్రమ లేకపోవడం మద్యం త్రాగడం,పొగాకు తీసుకొనడం వంటివి చేయడం వలన క్యాన్సర్ వ్యాధిన పడే అవకాశాలున్నాయని అన్నారు.ఆడవారిలో ఎక్కువగా రొమ్ము క్యాన్సర్,సర్వైకల్ క్యాన్సర్ వస్తున్నాయని రొమ్మునుండి నీరు కారిన వెంటనే డాక్టర్‌ని సంప్రదించాలని అన్నారు. మగవారిలో ఎక్కువగా నోరు,ఊపిరితిత్తుల క్యాన్సర్ ఉన్నాయని పొగాకు వాడడం,మద్యం సేవించడం తగ్గించాలని అన్నారు.క్యాన్సర్ మొదటి రెండో వ దశలో గ్రహించడం వలన చికిత్స చేసుకుంటే తగ్గిపోతుందని చివరి దశలో చికిత్స అవసరమని అన్నారు.అనంతరం స్దానిక బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఎంపిహెచ్ఓ మజీద్, ఎంపిహెచ్ఎస్ రియాజ్, పిహెచ్ఎన్ కృష్ణమ్మ, తదితర సిబ్బంది పాల్గొన్నారు.




## గోకులాలను, ఉద్యాన వనపంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**కలిగిరి, నవంబర్ 7, ప్రభాతవార్త;** జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ కలిగిరి మండ లంలోని గోకులాలు, ఉద్యాన వన పంటలను గురువారం పరిశీలించారు. గురువారం మండలంలోని వెలగపాడులో నిర్మాణంలోఉన్న గోకులాలను పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడారు.అంతేగాక ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో నిర్మాణాలు పూర్తిచేస్తే మరిన్ని గోకులాలు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈసందర్బంగా గోకులాలనిర్మాణాలనాణ్యాత ప్రమాణాలు,నిర్మాణాలకు అయ్యే కర్చు, నిర్మాణ పద్దతులు, పాడెపశువుల కొనుగోలు,దాణా, పాల నాణ్యత,మార్కెటింగ్ వివరాలు లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్బంగా లబ్దిదారులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే డబ్బులకు నిర్మాణాలు పూర్తికావన్నారు. తాము మరికొంత వేసుకొని నిర్మాణాలు అదికారులు చెప్పిన విదంగా పూర్తిచేస్తామన్నారు. అంతేగాక మేలురకమైన పాడెగేదెలను కొనుగోలు చేస్తామని, పాడెగేదెలకు నాణ్యమైన, పోషకాలతో కూడిన ఆహారాన్ని అందిస్తామన్నారు.నిర్మాణాల విషయంలో కొందరు నాయకులు కలుగజేసుకొని గత లో గోకులాలు నిర్మించినా ఇప్పటివరకూ బిల్లులు కాకపోవడంతో గోకులాల నిర్మాణాలకు కొందరు వెనుకడుగు వేస్తున్నారన్నారు.దీనిపై కల్కర్ మాట్లాడుతూ ఉపాదిహామీ పథకం ద్వారా ఈనిదులు విడుదల అవుతాయని తెలిపారు. అనంతరం వెలగపాడు పంచాయితీలోని కమ్మువారి పాళెంలో ఉపాది హామీ పథక క్రింద చేప దుతున్న ఉద్యానవన పంటలైన నిమ్మ మొక్కలు పెంపకాన్ని కలెక్టర్ పరిశీలించారు.నిమ్మమొక్కల పెంపకం, సాగుబడి విదానాలు, కాపుదశ, మార్కెటింగ్ తదితర విషయాలపై లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్బంగా లబ్దిదారులు మాట్లాడుతూ ప్రభుత్వం మొక్కలు ఇచ్చినా పెట్టుబడులు అధికంగా పెరిగిపోతున్నాయన్నారు. 5సంవత్సరాలు మొక్కలను పెంచి కాపుకు తెస్తే మార్కెట్ ఒడిదుడకుల వల్ల సరైనా లాభాలు రావడంలేదన్నారు. కూలీలుకూడా అదికంగా పెరిగి రైతుకు లాభాలు రావడంలేదన్నారు.దీనపై కల్కర్

సంభందిత అదికారులతో మాట్లాడుతూ ఈప్రాతంలో నిమ్మతోటలు అదికంగా ఉన్నందున రైతులు నష్టపోకండా ఒక యూనిట్‌ను ఏర్పాటు చేయాలన్నారు. రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం తరపున ఎఫ్‌టిఓఏర్పాటుచేసి దానిపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు.ధరవిషయంలో రైతులు నష్టపోకుండా చూడాలన్నారు. ఉత్తరకాల్వ వల్ల ఇబ్బందులు పుడుతున్నామయ్యా న్యాయం చేయండి,కలక్టరును వేడుకున్న వెలగపాడు రైతులు;సోమశిల ఉత్తం కాల్వ వల్ల తాము ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నామని సంభందిత అధికారులకు ఏళ్లకొలదీ చెప్పినా తమకు అన్యాయం జరుగుతుందని కలక్టరుగా మీరైనా తమకు న్యాయం చేయాలంటూ వెలగపాడు,కమ్మవారిపాళెం రైతులు కలక్టరును వేడుకున్నారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ సుమారు 300పైగా ఎకరాల ఆయకట్టుపొలం తమకు ఉందన్నారు. ఆపొలానికివానలు పడినప్పుడల్లా వాగులు పారి చెరువులు నిండి పంటలు పండించుకుంటామన్నారు. అయితే ఈప్రాంతంలో ఉన్న ఉత్తరకాల్వ తమకు వచ్చే వాగులకు అడ్డంగానిర్మించారన్నారు. దీనిపై అనేక సార్లు అదికారుల దృష్టికి తీసుకెళ్లినా న్యాయం జరగడంలేదన్నారు. వానకురిసినా వాగులు రాక పొలాలు బీడులుగా మారాయన్నారు.దీనిపై సంభంది అదికారులతో మీరైనా మాట్లాడి తమకున్యాయం చేయాలని రైతులు కలక్టరన దృష్టికి తెచ్చారు. పరిశీలించి న్యాయంచేస్తానని రైతులకుకలక్టరన హామీ ఇచ్చారు.

## ముదివర్తిపాలెం హత్య కేసులో ముద్దాయికి జీవిత ఖైదు, జరిమాన

**ఇందుకూరుపేట, నవంబర్ 7, ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలం ముదివర్తిపాలెం గ్రామంలో ఫిర్యాది చిట్టిబోయిన రమేష్ అతని కుమారుడు అయిన మృతుడు మహేంద్ర, సుగుణమ్మను ఆటపట్టిస్తూ కొట్టగా గమనిస్తూ ఉన్న ముద్దాయి చేవూరు సుధీర్ మహేంద్రతో గొడవ పెట్టుకుని, చంపాలనే ఉద్దేశంతో సాయంత్రం ఇంటికి వెళ్లి పథకం ప్రకారం హత్య చేయగా ముద్దాయిపై ఇందుకూరుపేట స్టేషన్ నందు కేసు నమోదు చేశారు. తగిన సాక్ష్యాలను పొందుపరచగా ప్రాసిక్యూషన్ వారు నేరం రుజువుచేయడంతో గురువారం న్యాయమూర్తి జీవిత ఖైదు, రూ.1000 జరిమాన విధించారు. ఈ కేసును అప్పటి సీఐ జగన్‌మోహన్‌రావు దర్యాప్తు చేసి చార్జ్ షీట్ దాఖలు చేశారు. పై కేసును వాదించడంలో ప్రతిభ కనపరిచిన అడిషనల్ పీపీ కేఎల్ నారాయణ, కేసు విచారణ, సాక్ష్యాలు పొందుపరచడంలో ప్రతిభ కనపరిచిన విచారణ అధికారి అప్పటి నెల్లూరు రూరల్ సీఐ జగన్‌మోహన్‌రావు, కోర్టు మానిటరింగ్ హెచ్‌సీ బ్రహ్మానందం, కోర్టు సిబ్బంది ఏ.మాల్యాద్రిలను ఎస్పీ అభినందించారు.

## అక్రమ మద్యం విక్రయిస్తున్న ఇద్దరు అరెస్టు



**సీతారామపురం నవంబర్ 7 ప్రభాతవార్త** సీతారామపురం మండలంలోని పోలంగారిపల్లి గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఉదయగిరి ఎక్సైజ్ ,ప్రొహిబిషన్ సిఐ పి. లక్ష్మణస్వామి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతు అందిన సమాచారం మేరకు తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించగా ఎం.వెంకటసుబ్బయ్య అనే వ్యక్తి నుండి పది మద్యం బాటిళ్ళు, పి రమణయ్య అనే వ్యక్తి నుండి 9 మద్యం బాటిళ్ళు స్వాధీనం చేసుకు న్నట్లు తెలిపారు. అనంతరం వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు.

## వైసీపీ నాయకుడు రావలకొల్లు బ్రహ్మనందంను పరామర్శించిన బుర్రా



**కందుకూరు, నవంబర్ 7, ప్రభాతవార్త** అనారోగ్యం కారణంగా ఇంటి దగ్గరే విశ్రాంతి తీసుకుంటున్న కందుకూరు పట్టణ సీనియర్ వైఎస్సార్‌సీపీ నాయకులు జనార్ధన్‌స్వామి ఆలయ చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందంను గురువారం మాజీ ఎమ్మెల్యేలు, వైసీపీ ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్‌యాదవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా యోగక్షేమాలు తెలుసుకుని ఆరోగ్యం మెరుగుపడే వరకు జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తోకల కొండయ్య, ముప్పవరపు కిషోర్, చీమల వెంకట రాజా,గణేశం గంగిరెడ్డి పాల్గొన్నారు.